


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

అన్నమయ్య

మంగళవారం | 9 డిసెంబర్ 2025

పేజీలు 8




# గంజాయి "గబ్బు"



**మత్తుబాబులతో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు...**

* ఇష్టారాజ్యంగా దాడులకు దిగబడుతున్న వైనం,,,
* మత్తులో వీధుల్లో వీర విహారాలు,,,
* యదేచ్ఛగా ఇతర ప్రాంతాల నుండి సరఫరా,,,
* ఆదాయం కోసం అడ్డదారులు

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** ఎన్ని చర్యలు తీసుకున్న ఎంత పగడ్బందీగా తనిఖీలు చేపడుతున్న, ఎన్ని కేసులు నమోదు చేస్తున్న, ఎంత గట్టిగా హెచ్చరికలు పంపుతున్న గంజాయి గబ్బు ఇతర ప్రాంతాల నుండి అందమైన జిల్లాలో అనేక నియోజకవర్గాలలో ముక్కు మూసుకునేలా వస్తుంది. ముఖ్యంగా విశాఖ లాంటి ప్రాంతాల నుండి, చెన్నై లాంటి ప్రాంతాల నుండి ఎలా ఈ గంజాయి జిల్లాలోకి వస్తుందో తెలియట్లేదు కానీ గంజాయి అమ్మకాలుగాని వాటికి బానిసగా మారి జీవితాలు నాశనం చేసుకుంటున్నా యువత ఆగడాలు మాత్రం ఏమాత్రం తగ్గడం లేదు. రాజంపేట, రైల్వే కోడూరు, రాయచోటి, మదనపల్లి, తంబళ్లపల్లి, పీలేరు, తో పాటు అనేక పెద్ద పెద్ద కళాశాలల సమీపంలో గంజాయి గబ్బు కనిపిస్తూనే ఉంది. ఇటీవల కాలంలో కొన్ని కళాశాలలో తరచుగా విద్యార్థులు గొడవలు పడుతూ ఉండడం, అలాంటి సమయంలో గంజాయి గబ్బు వారి వద్ద నుంచి వస్తుండడం చూస్తుంటే మరి యువతకు గంజాయి ఎలా సరఫరా అవుతుంది అనే విషయం మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారిపోయింది. అన్నమయ్య జిల్లాలో చాలా పోలీస్ స్టేషన్లో గంజాయి కేసులు నమోదయి ఉన్నాయి. అయితే ఆ కేసులలో నమోదైన వారు ఆ సమయంలో తప్పు ఒప్పుకొని ఇకపై చేయమని తిరిగి అదే పనిని కొనసాగిస్తున్నారని ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి. ముఖ్యంగా ఆదాయం కోసం అడ్డదారులు తొక్కుతూ కొందరు నాయకుల అండదండలతో అధికారులను ఇలాంటి విషయాలలో చూసి చూడనట్లు వ్యవహరించమని చెప్తుండడంతోనే గంజాయి రాయలసీమ ప్రాంతంలో రాజ్యమేలుతుందని పలువురు ఆరోపణలు చేస్తున్నారు.

**కళాశాలలే టార్గెట్**

పెద్ద పెద్ద కళాశాలలే టార్గెట్ గా గంజాయి వ్యాపారం కొనసాగుతుందని, ఒక్కసారి ఈ గంజాయి మత్తుకు అలవాటు పడితే తిరిగి వదులుకోవాలంటే జీవితం చాలదు అనే మిగతా 2లో

అన్నమయ్య జిల్లాలో గంజాయి గబ్బు ఎక్కువగా కనిపిస్తుంది. ఇటీవల కాలంలో యువత గంజాయి మత్తులో ఏం చేస్తున్నారో అర్థం కాక ఇష్టారాజ్యంగా దాడులకు, దౌర్జన్యాలకు దిగుతున్న సందర్భాలు చాలానే ఉన్నాయి. అన్నమయ్య జిల్లాలో గంజాయి సాగు లేకపోయినా గుట్టు చప్పుడు కాకుండా వ్యాపారం మాత్రం కొనసాగుతుందనే విమర్శలు జోరుగా వినిపిస్తుంది.

# రాజకీయం కాదు,, ప్రజా అభీష్టమే ముఖ్యం

**-రాజంపేట జిల్లా కేంద్రానికి కట్టుబడి ఉన్నాం**

**-జేపీసీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్ర సాధనకు ముందుకు వెళ్తాం**

**-రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు**

**రాజంపేట, మేజర్ న్యూస్:** రాజకీయం కంటే రాజంపేట ప్రజల అదృష్టమే తమకు ముఖ్యమని, అన్ని అర్హతలు ఉన్న రాజంపేటను జిల్లా కేంద్రం చేయాలని, తాము ఏ ప్రాంతానికి వ్యతిరేకం కాదని అయితే అర్హతను బట్టి రాజంపేట ప్రాంతాన్ని జిల్లా కేంద్రంగా చేయాలని, అందుకు న్యాయబద్ధంగా, ప్రజాబద్ధంగా, ప్రజా అభీష్టం మేరకు జిల్లా సాధన కొరకు జేఏసీతో కలసి ముందుకు వెళ్తామని రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు తెలియజేశారు. సోమవారం రాజంపేట నియోజకవర్గం ముఖ్య నాయకులతో ఆయన సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం అనాలోచిత నిర్ణయంతో రాజంపేట ప్రాంతం నష్టపోయిందని, అయితే న్యాయం చేయాల్సిన సమయం వచ్చిందని అందుకే రాజంపేట జిల్లా అయ్యేవరకు విశ్రమించేదే లేదనీ,న్యాయపరంగా రాజంపేట అన్ని విధాల జిల్లా కేంద్రానికి అర్హత గలదనీ, తమ న్యాయమైన డిమాండ్‌ను ప్రతి ఒక్కరూ తమ నినాదాన్ని ప్రభుత్వానికి వినిపించాలనీ, ప్రతి ఇంటి నుండి రాజంపేట జిల్లా కేంద్రానికి మద్దతు కావాలనీ, ప్రాంతం కంటే భవిష్యత్ తరాల బాగు కోసం కలిసి నడవాలనీ,గతంలో చేసిన




కుట్రలను ఈసారి భగ్నం చేయాలనీ, కొందరు స్వార్ధ రాజకీయాలతో గతంలో చేసినట్లుగానే ఇప్పుడు చేసేందుకు ప్రయత్నిస్తున్నారని, అయితే ఎట్టి పరిస్థితుల్లోనూ రాజంపేట ప్రజల కోసం జేఏసీతో కలిసి పనిచేస్తామని, స్వార్ధ రాజకీయాలను పక్కనపెట్టి ప్రజల ఆకాంక్షలను ముందుకు తీసుకువెళ్దామని ఆయన తెలియజేశారు. ఎవరి ప్రాంతం మిగతా 2లో

# రాజంపేటకు "సెంటర్" వర్తించదా?

* అమరావతికో న్యాయం! * రాయచోటికి ఒక న్యాయం! * రాజంపేటకి మరో న్యాయమా?
* తమ హక్కులను కాల రాస్తే ఉద్యమ తీవ్రత ఊహించలేరు
* రాజంపేట జిల్లా కేంద్రం చేయాలని కోరుతున్న ప్రజలు * ప్రభుత్వానికి వినతి

**రాజంపేట, మేజర్ న్యూస్:** రాజంపేట అన్నమయ్య జిల్లాలో అన్ని ప్రాంతాలకు సెంటర్‌గా ఉన్న విషయం తెలిసినా ఎందుకు ప్రభుత్వాలు రాజంపేట విషయంలో సరైన నిర్ణయం తీసుకోకుండా నిర్లక్ష్యం చేయడం ఏమిటని రాజంపేట ప్రాంత ప్రజలు ప్రశ్నిస్తున్నారు. రాష్ట్ర రాజధానిగా ఉండేందుకు అమరావతి ప్రాంతం రాష్ట్రానికి మధ్యలో ఉందని ఏర్పాటుచేసిన ప్రభుత్వం, అన్నమయ్య జిల్లా ఏర్పడినప్పుడు అన్ని ప్రాంతాలకు రాయచోటి సెంటర్లో ఉందని చెప్పి అప్పటి ప్రభుత్వం రాయచోట మిగతా 2లో



సూర్య www.suryaa.com



## మాజీ ప్రధాని వాజ్ పాయ్ విగ్రహ ప్రతిష్టకు తరలి రండి

**-చల్లపల్లి నరసింహారెడ్డి**



**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్:** తంబళ్లపల్లె బిజెపికి పార్టీ కార్యాలయంలో సోమవారం రాష్ట్ర బిజెపి సీనియర్ నాయకుడు చల్లపల్లి నరసింహారెడ్డి బిజెపి నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో బిజెపి బలోపేతానికి దివంగత మాజీ ప్రధాని వాజ్ పాయ్ చేసిన కృషి వర్ణనాతీతమన్నారు భారతదేశానికి పాలనా సంస్కరణల ఆధ్యుడు దివంగత మాజీ ప్రధాని వాజ్ పాయ్ విగ్రహ ప్రతిష్ట ఈనెల 14వ తేదీన మదనపల్లెలో జరిగే కార్యక్రమానికి బిజెపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.బిజెపి తొలి ప్రధానిగా తొలుత 13 రోజులు పనిచేసి ప్రలోభాలకు లోను కాకుండా పదవి త్యాగం చేసిన రాజకీయ దురందరుడని కొనియాడారు. ప్రధానిగా ఆయన చేసిన ప్రజాసేవ తో పాటు బిజెపి నేడు పాలనలో అగ్రస్థానంలో నిలవడానికి ఆయన వేసిన పునాది నేటి నాయకులకు ఆదర్శవంతమని అలాంటి నాయకుడి విగ్రహ ప్రతిష్ట మదనపల్లిలో ఏర్పాటు చేసుకోవడం మన అదృష్టమన్నారు. కాన మండలంలోని బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు తరలి రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షుడు పి వెంకటరమణ, బిజెపి సీనియర్ నాయకుడు గోల్డెన్ వ్యాలీ రమణారెడ్డి, మాజీ సర్పంచ్ రామస్వామి రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ శంకర్ రెడ్డి, యుగంధర్, రాఘవరెడ్డి, వెంకటరమణారెడ్డి, కొటాల మల్లికార్జున, హరినాథ్ రెడ్డి, మోహన్ మండలంలోని బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జిపి బిల్డింగ్ నిర్మాణానికి మోక్షం ఎప్పుడో



**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్:** తంబళ్లపల్లె మండలం పంచాలమర్రి పంచాయతీకి గ్రామ పంచాయతీ భవనం మంజూరు అయింది. ఈ భవన నిర్మాణానికి ఇరువర్గాల మధ్య భూ వివాదం చెలరేగి రచ్చకెక్కింది. భవన నిర్మాణానికి పంచాలమర్రిలో ఎల్పిఎం నెంబర్ 17 46 లో 0.05 సెంట్లు భూమి రెవిన్యూ, మండల పరిషత్ అధికారులు ధ్రువీకరించారు. పంచాయతీ భవనం నిర్మాణానికి అధికార పార్టీ నాయకులు భూమిని చదును చేయగా ఓ వ్యక్తి ఆ భూమి తాను కొన్నానని ఆ స్థలం నాకు చెందిందని లాయర్ నోటిస్ తో పాటు ఆ స్థలంలో తాత్కాలిక రేకుల షెడ్డు ఏర్పాటు చేయడంతో వివాదం చెలరేగింది. ఈ విషయమై గ్రామ సర్పంచ్ నాగేంద్రబాబు స్థానిక కార్యదర్శి ఈశ్వర్ రెడ్డి తోపాటు మండల పరిషత్ అధికారులకు ఫిర్యాదు చేయగా మండల పరిషత్ అధికారులు ఈ సమస్యను పరిష్కరించాలని జిల్లా ఉన్నతాధికారులకు నివేదికలు పంపినట్లు అధికారులు విలేకరులకు తెలిపారు.

## హంద్రీ -నీవా కాలువపై బ్రిడ్జిని నిర్మించండి

**- సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణికి విన్నవించిన ప్రజలు**

**- వాటర్ ప్లాంట్ యజమాని పెరవలి రెడ్డెప్ప వినతి**



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** మదనపల్లి పట్టణం,నెమలి నగర్,వడ్డిపల్లి, ఎన్.వి. ఆర్ లేఅవుట్ ప్రాంత ప్రజలు హంద్రీనీవా కాలువపైన బ్రిడ్జి లేకపోవడంతో పలు సమస్యలు ఎదుర్కొంటున్నట్లు సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణికి విన్నవించుకున్నారు. సోమవారం మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఈ ప్రాంతానికి చెందిన ప్రజలతో కలిసి ఎంపిఎల్ వాటర్ ప్లాంట్,బ్రిక్స్ యజమాని పి.రెడ్డెప్ప ఆధ్వర్యంలో తొలుత నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా రెడ్డెప్ప మాట్లాడుతూ గతంలో హంద్రీ-నీవా కాలువపైన తాము బ్రిడ్జి నిర్మించుకున్నామని చెప్పారు. మాదినికొండకు, కాలువ సమీపంలోని భూములకు,వ్యవసాయ పొలాలకు ఈ బ్రిడ్జిపైన వెళ్లే వాళ్లమని తెలిపారు.హంద్రీ-నీవా కాలువ నీళ్లు వదలడంతో హెచ్ఎన్ఎస్ అధికారులు ఈ బ్రిడ్జిని తొలగించడం జరిగిందన్నారు.దీనివల్ల పలు సమస్యలు ఎదుర్కొంటున్నట్లు వారు వాపోయారు.ముఖ్యంగా మృతదేహాలను తీసుకువెళ్లాలన్నా,వ్యవసా యం చేసుకునే రైతులు వారి కులాల వద్దకు వెళ్లాలన్నా,మాదినికొండకు పశువులు,మేకలు,గొర్రెలు తీసుకువెళ్లాలన్నా కష్టమవుతున్నట్లు చెప్పారు.ఈ సమస్యను పరిష్కారం చేసేలా బ్రిడ్జి ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజలు హెచ్ఎన్ఎస్ఎస్ అధికారులకు విన్నవించామని పేర్కొన్నారు.అయితే బ్రిడ్జిను నిర్మించడంలో ఆలస్యం అవుతుందని,దీనివల్ల అనేక సమస్యలు ఎదుర్కొంటున్నామని ఆగ్రహించారు.తన పరిశ్రమల ద్వారా ప్రభుత్వానికి రూ 20 లక్షలు పన్ను కడుతున్నట్లు రెడ్డెప్ప తెలియజేశారు.అనంతరం హంద్రీ-నీవా కాలువపైన బ్రిడ్జి నిర్మించాలని సబ్ కలెక్టర్ కు విన్నవించారు.జిల్లా కలెక్టర్,హెచ్ఎన్ఎస్ఎస్ అధికారుల దృష్టికి తీసుకెళ్లి మీ సమస్యను పరిష్కారం చేస్తానని సబ్ కలెక్టర్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు,రైతులు పాల్గొన్నారు.



## రాజంపేటకు "సెంటర్" వర్తించదా?

**(మొదటి పేజీ తరువాయి)**జిల్లా కేంద్రంగా ప్రకటించిన పరిస్థితుల్లో మరి ప్రస్తుతం అన్నమయ్య జిల్లాలో అన్ని ప్రాంతాలకు మధ్యలో ఉన్న రాజంపేట విషయంలో కూడా అదేనిర్ణయం తీసుకోవాలని, అలాకాకుండా రాజకీయ కారణాలతో ఈసారి రాజంపేటకు అన్యాయంచేస్తే మాత్రం పరిణామాలు తీవ్రంగా ఉంటాయని పలువురు హెచ్చరిస్తున్నారు. ప్రస్తుతం అన్నమయ్య జిల్లాలో ఉన్న రాయచోటి, రాజంపేట, రైల్వే కోడూరు ప్రాంతాలకు రాజంపేట ప్రాంతం సెంటర్ గా ఉందని, అటు సిద్ధవటం నుండి రాజంపేటకు రావడానికి కానీ, ఇటు రైల్వే కోడూరు ప్రాంతం నుండి రాజంపేటకు రావడానికి కానీ, రాయచోటి నుండి రాజంపేటకు రావడానికి కానీ దాదాపు సమాధానం దూరం ఉందని, అలాకాకుండా రాయచోటికి వెళ్లాలంటే ఎటు తిరిగినా దాదాపు 80 కిలోమీటర్లు వెళ్లాలని, దీనికి తోడు రాజంపేట రాయచోటి రహదారిని చూస్తే ఒళ్ళు గుల్ల కావాల్సిందేనని, అటువంటి మిట్ట సిద్ధవటం ప్రజలైతే కడప మీదుగాను రాజంపేట మీదుగాను రాయచోటి వెళ్లవలసిన పరిస్థితి ఏర్పడుతుందని, ఇలా ఇక్కడ రెండు నియోజకవర్గాల ప్రజలను ఇబ్బందులు పెడుతూ రాయచోటి జిల్లా కేంద్రంగా అక్కడ పనులపై వెళ్లాలంటే ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశాలు ఉన్నాయని, అలాగే రోడ్లపరంగా, రైల్వేపరంగా, ఇతర అవసరాలపరంగా రాజంపేట చాలా అనుకూలంగా ఉంటుందని వారు తెలియజేస్తున్నారు. రాజంపేట ప్రాంత ప్రజల ఆకాంక్షల మేరకు తప్పనిసరిగా రాజంపేట జిల్లా కేంద్రం చేసి సమన్యాయం పాటించాలని, రాష్ట్ర రాజధానికి ఎటువంటి అవకాశాలను పరిశీలించారో, గతంలో జిల్లా కేంద్రం ఇచ్చేటప్పుడు ఏ విధంగా పరిశీలన చేశారో అదే విధంగా రాజంపేటను కూడా పరిశీలించాలని పలువురు నాయకులు తెలియజేస్తున్నారు. రాజంపేట జిల్లా కేంద్రం విషయంలో ప్రభుత్వానికి తమ బాధను తెలియజేసేందుకు రోజురోజుకు తమ నిరసన గలాన్ని పెంచుతూ రాజంపేట రైల్వే కోడూరు ప్రజలు ప్రభుత్వానికి విన్నవించుకుంటున్నారు. మరి చూడాలి అమరావతికి గతంలో రాయచోటికి వర్తించిన సెంటర్ పాయింట్ రాజంపేటకు వర్తిస్తుందో లేదో,,

## గంజాయి "గబ్బు"

**(మొదటి పేజీ తరువాయి)** విషయం తెలియక ఎంతోమంది యువత చిత్తవుతూ తమ జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారనే సంఘటనలు చాలానే జరిగాయి. దీనికి తోడు బాధలు మరిచిపోయేందుకు గంజాయి మత్తు ఉపయోగపడుతుందని అపోహపడుతూ ఆ గంజాయి మద్యలోనే అనేక అఘాయిత్యాలు, ఆగడాలకు అనేకమంది పాల్పడడం చూస్తుంటే భవిష్యత్తులో ఈ గంజాయి వ్యాపారాన్ని అరికట్టకపోతే యువతతో పాటు అనేకమంది అడ్రస్ లేకుండా పోయే పరిస్థితి ఏర్పడుతుందని, కావున మత్తు జోలికి వెళ్లి మరణాన్ని కొని తెచ్చుకోవద్దని పలువురు హితవు పలుకుతున్నారు.

**గంజాయిపై పోలీసు దృష్టి**

గంజాయి సరఫరా, విక్రయాలపై గతంలో పోలీసు వారు గట్టిగా చర్యలు తీసుకుని అనేక మందిపై కేసులు నమోదు చేసి చాలావరకు కట్టడం చేశారు. అయితే ఇటీవల కాలంలో గంజాయి అక్రమ రవాణా కానీ, విక్రయాలు కానీ కొత్త పుంతలు తొక్కుతున్నాయి. అది ఎలా అంటే హైవేలుకి ఆదుకొని ఉన్న టీ స్టాళ్ళు, రెస్టారెంట్లు, ఇతర యువతకు అనుకూలంగా ఉండే ప్రాంతాలలో ఎవరికి అనుమానం లేకుండా గంజాయి ప్యాకెట్లు అందుబాటులోకి వస్తున్నాయని పలువురు ఆరోపణలు చేస్తున్నారు. అలాగే కావాలనుకున్న వారికి హోమ్ డెలివరీ సౌకర్యం కూడా కల్పిస్తున్నట్లు పలువురు తెలియజేస్తున్నారు. ఎన్ని కేసులు పెట్టిన, నిఘా పెట్టిన పోలీసులు తీసుకోవాల్సిన చర్యలు తీసుకుంటున్న పోలీసులతో పాటు సామాన్య ప్రజలు కూడా వారికి సహకరించి గంజాయి పై సమాచారం అందిస్తే ఈ మహమ్మారి నుండి యువతతో పాటు ప్రజలను కాపాడవచ్చు. మరి ఆదాయం కోసం యువతను బానిసగా చేసుకుంటూ గంజాయి వ్యాపారం కొనసాగిస్తున్న అనేకమంది గొప్పవారవుతుంటే ఆ మత్తులో పడి తమ జీవితాలను నాశనం చేసుకునే అనేకమంది మత్తుకు చిత్తయ్ భవిష్యత్తును కోల్పోతున్నారు. మరి ఇప్పటికైనా గంజాయి మీద పోరాటం కోసం పోలీసులతో కలిసి ప్రజలు కూడా ముందడుగు వేస్తే తప్పనిసరిగా ఈ మత్తును మనమే చిత్తు చేయొచ్చని పలువురు తెలియజేస్తున్నారు.

## పిపిపిని మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణ కుట్ర ను అడ్డుకోవాలి

**-విద్యార్థి లోకానికి ఎస్ఎఫ్ఐ పిలుపు**

**-రియంబర్స్ మెంట్‌ను తక్షణమే విడుదల చేయాలి**




**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్:** రాష్ట్రంలో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో పాలకులు వైఫల్యం చెందారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షు, కార్యదర్శులు నరసింహ సర్వేపల్లి, డివి రమణ పిలుపునిచ్చారు .రైల్వే కోడూరు ప్రాంతంలో ఏపీ ఎన్ జి ఓ నందు జిల్లా విస్తృత స్థాయి సమావేశం ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి లతీఫ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా నలుమూలల నుండి ముఖ్యమైన నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షు, కార్యదర్శులు నరసింహ సర్వేపల్లి, డివి రమణ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యను ప్రైవేట్ కార్పొరేట్ వ్యక్తులకు అప్పజెప్పే ప్రయత్నం చేస్తున్నారని అందులో భాగంగానే నేడు మెడికల్ కాలేజీ లను పి పి పి పేరుతో ప్రభుత్వ విద్యను వైద్యాన్ని పేద బడుగు బలహీన వర్గ విద్యార్థులకు అందకుండా చేసే ప్రయత్నం చేస్తుందని దానికి వ్యతిరేకంగా ఎస్ ఎఫ్ ఐ పోరాడుతుందని ఆ పోరాటంలో విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని మెడికల్ కాలేజ్ ప్రైవేటీకరణ ను అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. అధికారంలోకి రాక ముందు నారా లోకేష్ ఉన్నత విద్య కు శాపంగా ఉన్న జీవో నెంబర్ 77ను రద్దు చేస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చి 18 నెలలు అవుతున్న హామీని విస్మరించారన్నారు. పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకపోవడంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఫీజులు కట్టలేక అప్పుల పరిస్థితి ఉందని కాబట్టి వెంటనే 4700 కోట్ల ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలని అన్నారు. కోడూరు ప్రాంతంలో ప్రత్యేక ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేయాలని ప్రభుత్వ ఐటిఐ కాలేజ్ కూడా ఏర్పాటు చేయించడం కోసం స్థానిక టిడిపి ఇన్చార్జి, ఎమ్మెల్యే చొరవ చూపాలని వారు తెలిపారు. సౌత్ ఇండియాలోనే అతిపెద్ద ఫ్రూట్స్ బిజినెస్ గా ఉన్న రైల్వే కోడూరులో జ్యూస్ ఫ్యాక్టరీని, మంగంపేట మైనింగ్ స్థానికులకు 70% ఉద్యోగంలు ఇవ్వాలని అన్నారు. కోడూరు ఏరియా ఆసుపత్రిలో బ్లడ్ స్టోరేజ్ బ్యాంకు ఏర్పాటు చేయాలని అన్నారు. అంతే కాకుండా విద్య, ఉపాధి కల్పించడంలో పాలకులు నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. నరేంద్ర మోడీ అధికారం లోకి రాక ముందు నిరుద్యోగ యువతకు సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన మోడీ అధికారం చేపట్టి 11 ఏళ్లు అయినప్పటికీ ఆ ఊసే ఎత్తడం లేదని ఆరోపించారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుకరిస్తూ దేశంలో నిరుద్యోగాన్ని పెంచి పోషిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భారత్ వెలిగిపోతుందని ఒకవైపు చెప్తూనే మరోవైపు మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ తన రాజకీయ పబ్బాన్ని గడుపుకుంటున్నారని ఆరోపించారు. జిల్లాలో పరిశ్రమలు లేకపోవడం వల్ల ఉపాధి అవకాశాలు లేక యువత వలసలు వెళుతున్నారని జిల్లాలో పరిశ్రమలు స్థాపించి నిరుద్యోగులకు ఉపాధి కల్పించి వలసలను ఆపాలని డిమాండ్ చేశారు. జిల్లా ఉపాధ్యక్షులు మదన్ మోహన్ రెడ్డి, గురునాథ్, ఆఫ్రిద్, ప్రశాంత్, జగన్ ,సుమంత్, వేణు , ఇర్ఫాన్, రిషి, లోకేష్, కృష్ణ తరుణ్, చిన్న జిల్లా నలుమూలల నుండి ముఖ్యమైన ఎస్ఎఫ్ఐ నాయకులు విద్యార్థులు తదితరులు భారీగా పాల్గొన్నారు.

## రాజకీయం కాదు ప్రజా అభీష్టమే ముఖ్యం

**(మొదటి పేజీ తరువాయి)**అభివృద్ధి చెందాలని వారు అనుకుంటారని అయితే అర్హతను బట్టి, కావాల్సిన వనరులను బట్టి ప్రభుత్వమే మంచి నిర్ణయం తీసుకుంటుం దని తాము ఆశిస్తున్నామని, న్యాయపరంగా మన డిమాండ్లను ప్రభుత్వం పరిశీలిస్తుందన్న ఆశతో ప్రతి ఒక్కరూ జిల్లా కేంద్రం కోసం కలిసి నడవాలని ఆయన పిలుపునిచ్చారు.

**CHANGE OF NAME**

UPPATURI BHARATHI, W/O. LAKSHMI NARAYANA, PARENTS OF UPPATURI SRI CHAITHANYA, PASSPORT NO. M3007827 R/O. ATHIGARIPALLI, PENAGALUR (M), ANNAMAYYA (DT), A.P., DECLARE THAT TO OUR SON NAME HAS CHANGED TO UPPATURI SRI CHAITHANYA (NEW NAME) FROM UPPATURU SRI CHAITHANYA (OLD NAME).

# హాస్టల్ వార్డెన్ లకు జీతాలు విడుదల చేయాలి

**-బద్దె భాను ప్రకాష్ డిమాండ్**

**-సమయానికి జీతాలు రాక ఇబ్బందులు ఎదుర్కొంటున్న హాస్టల్ వార్డెన్లు**

**-ఒకటి రెండు తేదీల్లో హాస్టల్ వార్డెన్ లకు జీతాలు ఇవ్వాలి**

**-దళిత బహుజన విద్యార్థి ఫెడరేషన్**



**కేవి పల్లి మేజర్ న్యూస్:** హాస్టల్ వార్డెన్‌లకు సమయానికి జీతాలు రాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని లిదళిత బహుజన విద్యార్థి ఫెడరేషన్ డి.బి.ఎస్.ఎఫ్ ఉమ్మడి చిత్తూరు జిల్లాలా అధ్యక్షుడు బద్దె భాను ప్రకాష్‌లి ఒక ప్రకటనలో తెలియజేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోషల్ వెల్ఫేర్ బీసీ వెల్ఫేర్ వార్డెన్లు సమయానికి జీతాలు రాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారన్నారు, ప్రతి వార్డెన్ ఒకటో తేదీ నుండి 5వ తేదీ వరకు ఈఎంఐలు పెట్టుకోవడం వల్ల జీతాలు పడకపోవడంతో వారు తీసుకున్న లోన్లు పరంగా చెక్‌బౌన్స్ అదేవిధంగా విద్యార్థులకి అవుతున్నాయని వారన్నారు, ఒకపక్క బీసీ వెల్ఫేర్ సోషల్ వెల్ఫేర్ ఐదు ఆరు నెలల నుండి బిల్లులు రాక అవస్థలు గురవుతూ అప్పులు తెచ్చి విద్యార్థులకు అన్నం పెడుతున్నారని ఏదో జీతం వస్తే కొద్దిగా ఇబ్బందులు తగ్గుతాయని ఉద్దేశంతో ఎదురు చూస్తూ ఉంటే 8వ తేదీ గడుస్తున్న ఇంతవరకు జీతాలు రాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు, తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి హాస్టల్ వార్డులకి తక్షణమే జీతాలు అందించాలని అధికారులు కోరుచున్నది.

# పిజిఆర్ఎస్ అర్జీలకు సకాలంలో, నాణ్యతతో పరిష్కారం చూపాలి

**-జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్**





**రాయచోటి, మేజర్ న్యూస్:** పిజిఆర్ఎస్ అర్జీలకు సకాలంలో,నాణ్యతతో పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం రాయచోటి కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ సిస్టం-పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అందిన ప్రజల సమస్యలను అత్యంత ప్రాధాన్యతతో బాధ్యతగా పరిష్కరించాలన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం కూడా ఫిర్యాదుల పరిష్కారంపై నేరుగా పర్యవేక్షణ చేయడం జరుగుతోందన్నారు. ప్రతి సమస్యను మరియు ప్రజల నుంచి వచ్చే ఫీడ్ బ్యాక్ ను ప్రభుత్వం సీరియస్ గా పరిశీలిస్తుందని, కాబట్టి అధికారులందరూ ప్రాధాన్యతగా ఫిర్యాదులను నూరు శాతం పరిష్కరించాలన్నారు. ఇప్పటికే పెండింగ్లో ఉన్న బియాండ్ ఎస్ఎల్ఏ దరఖాస్తులపై వెంటనే చర్యలు తీసుకుని పరిష్కరించాలన్నారు. సమస్యను పట్టుకొని పరిష్కారం కోసం ఎంతో ప్రయాసతో ప్రజలు అధికారుల వద్దకు వస్తారని, వారి సమస్యను సావధానంగా వినాలన్నారు. సమస్య ఏమిటి, దానిని ఎలా పరిష్కరించాలన్న విషయాలపై అధికారులకు అవగాహన ఉండాలని, చిత్తశుద్ధితో ప్రజల సమస్యలను నాణ్యతగా పరిష్కరించాలని పేర్కొన్నారు. అనంతరం వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. అర్జీదారులకు స్నాక్స్, వాటర్ బాటిల్, టీ సౌకర్యాలను కల్పించిన జిల్లా కలెక్టర్ ఎన్నో వ్యయ ప్రయాసలతో, సుదూర ప్రాంతాల నుంచి జిల్లా కేంద్రం రాయచోటికి వచ్చిన అర్జీదారులకు జిల్లా కలెక్టర్ స్నాక్స్, వాటర్ బాటిల్, టీ సౌకర్యాలను కల్పించారు. అర్జీ దారులు ఈ సౌకర్యాలను వినియోగించుకొని ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, డిఆర్ఓ మధుసూదనరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# కార్యసిద్ధి వినాయక స్వామి ఆలయం నందు ఘనంగా సంకటహర చతుర్థి పూజా కార్యక్రమం



**పెనగలూరు, మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా పెనగలూరు మండలం పి కొత్తపల్లి గ్రామం లో శ్రీ కార్య సిద్ధి వినాయక స్వామి ఆలయం నందు ఘనంగా సంకటహర చతుర్థి పూజ జరిగినది ఉదయం స్వామివారికి ఆలయమునందు పంచామృత అభిషేకము అష్టోత్తర శతనామ పూజలు జరిగాయి మరియు సాయంత్రము ఘనంగా పూజలు జరిగాయి ఈ కార్యక్రమానికి మండలంలో నలుమూలల నుంచి భక్తాదులు విచ్చేసి స్వామివారి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.





# దొడ్డిపల్లి గయాలి భూమి ఆక్రమణలను అరికట్టండి

**పీలేరు ఎమ్మార్‌ోకి మాల మహానాడు ఐక్యవేదిక వినతి**



**పీలేరు మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా పీలేరు మండలం దొడ్డిపల్లి గ్రామంలో ప్రభుత్వ గయాలి భూమిపై జరుగుతున్న ఆక్రమణలను అరికట్టాలని మాల మహానాడు ఐక్యవేదిక డిమాండ్ చేశారు. మండలంలో దొడ్డిపల్లి రెవెన్యూ గ్రామానికి చెందిన సర్వే నెం.1414లో ఉన్న ఎ.1.53 సెంట్లు (దాదాపు ఎ.2.00 సెంట్లు) గల ప్రభుత్వ గయాలి భూమి కొంతమంది వ్యక్తులచే అక్రమంగా ఆక్రమించబడుతున్నదని ఆరోపిస్తూ, దీనిపై తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ మాల మహానాడు ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుర్రం నారాయణ ఆధ్వర్యంలో పీలేరు ఎమ్మార్వో శివ కుమార్ వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దొడ్డిపల్లి విఆర్ఓ ఎల్లప్పను పిలిచి విచారించి, గయాలి భూమినిఉమ్మడిగా కొంతమంది వ్యక్తులు మట్టిపోసి చదును చేసి, అక్రమంగా వెంచర్లు వేసి అమ్మకానికి పెట్టడం ప్రజా ప్రయోజనాలకు విఘాతం కలిగించడమే కాకుండా ప్రభుత్వ భూమిని దోపిడీ చేయడం అని తెలిపారు. రాబోయే రోజుల్లో మదనపల్లి జిల్లా, పీలేరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు అవకాశం ఉన్న నేపథ్యంలో ఈ భూమి ప్రజలకు ఎంతో కీలకమని చెప్పారు. ఈ నేపథ్యంలో సంబంధిత అధికారి అయిన పీలేరు ఎమ్మార్వో తక్షణమే స్పందించి పూర్తి స్థాయిలో సర్వే నిర్వహించి, ప్రభుత్వ భూమిపై జరుగుతున్న ఆక్రమణలను తొలగించి, భూమిని రెవెన్యూ శాఖ స్వాధీనంలోకి తీసుకోవాలని వారు కోరారు. అదేవిధంగా, ఈ గయాలి భూమిని అర్హులైన షెడ్యూలు కులాలు మరియు షెడ్యూలు తెగల వారికి ఇంటి పట్టాలు మంజూరు చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ప్రభుత్వానికి చెందిన ఈ గయాలి భూమిని రక్షించేందుకు మేము ప్రజలతో కలిసి పోరాడుతాము అని తెలిపారు. అధికారులు వెంటనే విచారణ చేసి చర్యలు తీసుకోవాలి డిమాండ్ చేసారు. భూమిని అక్రమంగా ఆక్రమించే వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం అత్యవసరం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రఉపాధ్యక్షులు మద్దెల.అమృత్ తేజ, ఎ.బి.ఎమ్.ఎస్ మండల అధ్యక్షులు యండపల్లి వెంకటరమణ, మాల మహానాడు ఐక్యవేదిక సభ్యులు పల్లం.నారాయణ, గుర్రం.లోకనాదం, జి.సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఏనుగుల దెబ్బకు అరటి పంట నష్టం విలవిల లాడుతున్న రైతులు

**- ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు ఆవేదన**



**ఓబులవారిపల్లె మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు నియోజకవర్గంలోని ఓబులవారిపల్లి మండలం బాలి రెడ్డిపల్లి పంచాయతీ పరిధిలోని ఇందిరా నగర్ కు చెందిన ఎం గురు ప్రసాద్,డి సుబ్రహ్మణ్యం ఏ నరసమ్మ మందపాటి సుబ్రహ్మణ్యం వీరు అప్పులు చేసి అరటి పంటను వేసుకొన్నారు. పంట చేతికొచ్చే సమయంలో సోమవారం తెల్లవారుజామున ఏనుగుల మంద అరటి పంట చెట్లుతో సహా పెకిలించి వారికి తీవ్ర నష్టాన్ని కలిగించాయి. ఆ పంటను చూసి రైతులు విలవిలలాడుతూ జిల్లా వైసీపీ యూత్ సెక్రటరీ దమ్ము రఘు కు చేరవేశారు. వీరు అరటిపంట వేసుకునే దానికి అప్పులు తెచ్చుకుని కొనసాగి స్తుండగా ఏనుగుల దాటికి పంట చెల్లా చెదిరిపోయాయి. ఈ పంటను చూసి దమ్ము రఘు మాట్లాడుతూ ప్రభుత్వం వీరికి తక్షణ సహాయం అందించాలని కోరారు. ఈ విషయం ఫారెస్టర్ రేంజర్ కు కూడా వినతి పత్రం అందించామని వారు తెలిపారు. నష్టపోయిన వారికి సంబంధిత అధికారులు చొరవ చూపి వారికి జరిగిన నష్టాన్ని అంచనా వేసి, రైతులను ఆదుకునే విధంగా నష్టపరిహారం అందేలా చూడాలని జిల్లా యూత్ సెక్రటరీ దమ్ము రఘు కోరారు.



# జెఎన్టియూఏ జట్టుకి విశ్వం విద్యార్థులు ఎంపిక

**- అభినందించిన కళాశాల యాజమాన్యం**

**కురబలకోట,మేజర్ న్యూస్ :** అంగళ్లు సమీపంలోని విశ్వం ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు జేఎన్టీయూ యూనివర్సిటీ అనంతపురం వాలీబాల్ మరియు బాస్కెట్ బాల్ జట్టుకు ఎంపిక జరిగినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణా రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణా రెడ్డి మాట్లాడుతూ నెల్లూరు ఎన్.బి.కే.ఆర్ ఇంజనీరింగ్ కాలేజీలో జేఎన్టియూ అనంతపురం పరిధిలో జరిగిన వాలీబాల్ పోటీలో విశ్వం ఇంజనీరింగ్ కాలేజీ సిఎస్ఈ సెకండ్ ఇయర్ స్టూడెంట్ అబ్దుల్ మహమ్మద్ షమీర్ మరియు నంద్యాల ఆర్.జి.ఎం ఇంజనీరింగ్ కాలేజీలో జరిగిన బాస్కెట్ బాల్ సెలక్షన్లలో విశ్వం ఇంజనీరింగ్ కాలేజీ బి.టెక్ సెకండ్ ఇయర్ ఈఈఈ విద్యార్థి హేమంత్ కుమార్ యూనివర్సిటీ తరఫున ఆడే మెయిన్ టీములకు ఎంపికయినట్లు తెలియజేశారు. ఇంకా కాలేజీ నందు ఎక్కువ మంది విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. కళాశాల ఫీజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ ఎం.మహేంద్ర రెడ్డి,ఆర్.రాజ్ కుమార్ మరియు ఏ.సురేష్ మాట్లాడుతూ నిరంతర శిక్షణ మరియు పట్టుదల ద్వారా విద్యార్థులు ఆటల పోటీలలో విద్యార్థులు విజయం సాధిస్తారని తెలియజేశారు. ఈ సందర్భంగా





కాలేజ్ మేనేజ్మెంట్ ఎం.ప్రభాకర్ రెడ్డి,ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణారెడ్డి,వైస్ ప్రిన్సిపాల్ టీఎస్ గౌస్ బాషా,అన్ని విభాగాల డీన్స్,హెచ్ఓడిలు మరియు విద్యాపకులు ఎంపికైన విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థులు ఈ సందర్భంగా మాట్లాడుతూ మేము ఈ అద్భుత అవకాశాల్ని సద్వినియోగపరచుకొని భవిష్యత్తులో సత్తాచాటుతామని స్పష్టం చేశారు.

# ప్రజాదర్బార్‌లో టిడిపి ఇన్చార్జి ముక్కా రూపానంద రెడ్డి

సమస్యల పరిష్కారానికి ఏకైక నాయకుడు



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు మండలంలోని రాఘవ రాజుపురం టిడిపి కార్యాలయం నందు ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ ఇంచార్జి, కుడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి నిర్వహించారు.ప్రజాదర్బాల్లో ప్రజల సమస్యలకు స్పందించి నేరుగా సంబంధిత అధికారులతో మాట్లాడి ముక్కా రూపానంద రెడ్డి కొన్ని సమస్యలను పరిష్కరించారు.రైల్వే కోడూరులో ముక్కా రూపానంద రెడ్డి ప్రజా దర్బార్‌కు ప్రజల నుండి అపూర్వ స్పందన సమస్యల పరిష్కారంలో మెలకువలుగా సమస్యల్ని పరిష్కరించడంలో ముందుకు పోవడం ఇది కొత్తదనంగా ప్రజలకు ఒకింత మేలు చేకూర్చే విధంగా కృషి చేస్తున్నారని నియోజకవర్గంలోని ప్రజలు కొనియాడుతున్నారు.అదేవిధంగా వినతుల పరిష్కారంలో స్పీడుగా కోడూరులో ముక్కా రూపానంద రెడ్డి ప్రజా దర్బార్ విజయవంతం కావడంతో ప్రజల మన్నలను పొందుతున్నాడు.కోడూరు పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు తమ వినతి పత్రాలతో కార్యక్రమానికి విచ్చేసి, తాము ఎదుర్కొంటున్న సమస్యలను రూపానంద రెడ్డి కి వివరించారు. ప్రజల నుంచి వచ్చిన వినతులను శ్రద్ధగా విని, వెంటనే పరిష్కరించగల సమస్యలపై సంబంధిత అధికారులతో నేరుగా ఫోన్ చేసి తక్షణ చర్యలు తీసుకునేలా ముక్కా రూపానంద రెడ్డి మార్గనిర్దేశం చేశారు. మరిన్ని సమస్యలకు సంబంధించిన ఫైళ్లను స్వీకరించి, వాటి పరిష్కారానికి త్వరితగతిన చర్యలు తీసుకుంటామని ప్రజలకు హామీ ఇచ్చారు. ప్రజలకు ఎప్పుడూ అండగా ఉంటూ వారి సమస్యల



పరిష్కారమే తన ప్రధాన కర్తవ్యమని ముక్కా రూపానంద రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా తెలియజేసుకునేందుకు ఇలాంటి ప్రజాదర్బార్లు నిర్వహించడం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పారదర్శక పాలనకు సూచన అని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో జయ చంద్ర, టిడిపి నాయకులు తిప్పన రాజశేఖర్,మౌలా, మైనార్టీ నాయకురాలు సయ్యద్ మెహతాజ్ బేగంతో పాటు పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు అభిమానులు భారీస్థాయిలో పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు



**గాలివీడు,మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని స్థానిక భవిత కేంద్రంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాధికారులు పి. నాగరాజు, వి. శ్రీనివాసులు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివ్యాంగుల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలను వివరించి,ప్రతి ఒక్కరూ వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.భవితా కేంద్రానికి ప్రతిరోజూ పిల్లలను పంపాలని, ప్రతి మంగళవారం భవిత కేంద్రంలో నిర్వహించే ఫిజియోథెరపీ క్యాంపులకు తప్పనిసరిగా హాజరుచేయాలని తల్లిదండ్రులకు తెలియజేశారు.ట్రాన్స్‌పోర్ట్, ఎస్కార్ట్, హెూం-బేస్డ్, గర్ల్స్ స్టైఫండ్ వంటి పథకాలు దివ్యాంగుల పాలిట వరంలా మారాయన్నారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల మెయిన్ ప్రధానోపాధ్యాయులు టి. వెంకటరమణా రెడ్డి,దివ్యాంగ పిల్లలు,వారి తల్లిదండ్రులు, ఐఈఆర్పీలు వి. కలందర్,టి. కృష్ణవేణి పాల్గొన్నారు.

# ఆరోగ్యం పట్ల ప్రజలు జాగ్రత్తలు పాటించాలి

– ఎన్ఎస్ఎస్ వాలంటీర్లచే హెల్త్ సర్వే




**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ ప్రత్యేక శిబిరంలో భాగంగా సోమవారం గ్రామపంచాయతీలోని ప్రతి ఇంటికి వెళ్లి ఆరోగ్య సర్వేని నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సేగు రెడ్డప్ప రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాల ప్రభావంతో పల్లెలలో విష జ్వరాలు మరియు వివిధ రకాల జబ్బులు వ్యాపించే అవకాశం ఉంది. కనుక వివిధ రకాల అంటూ వ్యాధుల గురించి ప్రజలలో అవగాహన అవసరమని తెలియజేశాడు. ఈ అవగాహనను గ్రామ ఏఎన్ఎం సహకారంతో వాలంటీర్స్ ప్రతి ఇంటికి వెళ్లి వివరంగా వివరించారు.అదేవిధంగా ఆ గ్రామప్రజలలో ఎలాంటి అనారోగ్యాలు కలిగి ఉన్నారని వారి పూర్తి సమాచారాన్ని సేకరించి సంబంధిత ఆరోగ్య కార్యకర్తలకు ఇవ్వడం జరిగింది.అంతేకాకుండా గ్రామంలో అంటూ వ్యాధులు ప్రబలకుండా ఎలాంటి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని వాలంటీర్స్ చక్కగా ప్రజలకు అర్థమయ్యే రీతిలో తెలియజేశారు.ఇందులో భాగంగా అంకిశెట్టిపల్లి గ్రామ సచివాలయం సిబ్బంది మరియు ఆరోగ్య కార్యకర్తలతోపాటు బాలికల జూనియర్ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ మురళీధర్ రెడ్డి పాల్గొన్నారు.

# జాతీయ సాఫ్ట్ బాల్ పోటీలకు రిషిత్ వర్మ ఎంపిక



**పుల్లంపేట, మేజర్‌న్యూస్ :** గుంటూరు లో జరిగిన ఎస్ జి ఎఫ్ అండర్ 19 బాలురు బాలికలు రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలు గుంటూరు జిల్లా మోదుకూరులో జరిగాయి. బాలురు విభాగంలో రెండవ స్థానము వైఎస్ఆర్ కడప జిల్లా జట్టు నిలిచింది.బాలికల విభాగంలో నాలుగో స్థానము నిలిచింది. బాలురు భాగంలో రాష్ట్ర పోటీల్లో ఏ. రిషిత్ వర్మ అత్యధిక ప్రతిభ కనబరిచి జనవరిలో జరిగే ఢిల్లీలో జాతీయ పోటీలకు ఎంపికయ్యారు. ఎంపిక పట్ల వైయస్సార్ కడప ఎస్‌జిఎఫ్ సెక్రటరీ చంద్రమోహన్ రాజు, ఏపీ మోడల్ స్కూల్ పుల్లంపేట ప్రిన్సిపల్ లీలా శ్రీహరి, ఫిజికల్ డైరెక్టర్ పి నీలకంఠ రావు అధ్యాపక బృందం రిషిత్ వర్మను అభినందించారు.

# సిటిఎం పెద్దచెరువు ఆయకట్టు రైతుల సమస్యను పరిష్కరించండి

– సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణికి విన్నవించిన అన్నదాతలు



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** మదనపల్లి రూరల్ మండలం,సిటిఎం పెద్ద చెరువు సమస్యలను పరిష్కారం చేయాలని స్థానిక రైతులు సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణికి విన్నవించారు.సోమవారం మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద కొత్తవారి పల్లి,సిపిఎం గ్రామ పంచాయతీలకు చెందిన రైతులు సర్పంచ్ మహేష్ బాబు, నాయకులు సహదేవఆధ్వర్యంలోనిరసనకార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ నేషనల్ హైవే సిటిఎం పెద్ద చెరువు ఆనుకొని వెళ్లడంతో దారి లేకుండా పోయిందన్నారు. దీనివల్ల చెరువు ఆయకట్టు రైతులు అనేక ఇబ్బందులకు గురవుతున్నట్లు వాపోయారు. వ్యవసాయ పొలాల వద్దకు పోవాలంటే సాధ్యం కావడం లేదని చెప్పారు.గత ప్రభుత్వంలో అండర్ పాస్ రోడ్డు వేశారని,అక్కడి నుండి పొలాలు వద్దకు రోడ్డు వేయలేదన్నారు.పండిన పంటలను నివాస గృహాలు,మార్కెట్ కు తరలించాలంటే కష్టమవుతుందని చెప్పారు.హంద్రీ-నీవా నీళ్లు చెరువులోకి వస్తున్నాయని,తూములు మూయకపోవడంతో వాటి గుండా నీరు వృధాగా పోతున్నట్లు తెలిపారు.వచ్చిన నీరంతా వెళ్ళిపోతుండడంతో చెరువు నిండక రైతులకు ఉపయోగం లేకుండా పోతుందని ఆవేదన చెందారు.వీఆర్ఏలు నిర్లక్ష్యం చూపడంతో సిటిఎం పెద్ద చెరువు సమస్యలు పరిష్కారం కావడం లేదని మండిపడ్డారు.తమ రెండు గ్రామపంచాయతీలో పనిచేస్తున్న బంట్రోతులు సబ్ కలెక్టర్,తహసీల్దార్ కార్యాల యంలో పనిచేస్తున్నారని,తమ గ్రామ సమస్యలను వదిలి వేశారని ఆరోపించారు.వెంటనే తమ సమస్యలు గుర్తించివాటిని పరిష్కారం చేయాలని విన్నవించారు.అనంతరం సబ్ కలెక్టరుకు వారి సమస్యలు పరిష్కారం చేయాలని ఫిర్యాదు చేశారు.ఈ కార్యక్రమంలో రైతులు బొజ్జన్న,సహదేవ,చెరువు కమిటీ చైర్మన్ ప్రసాద్ నాయుడు,కేశవ రెడ్డి,గ్రామ కమిటీ అధ్యక్షులు ఓ.శ్రీనివాసులు,రామకృష్ణా రెడ్డి,కె.చంద్ర తదితరులు పాల్గొన్నారు.



# 4వ పిల్లల విజ్ఞానోత్సవంలో శ్రీభువన విద్యాలయం విద్యార్థుల ప్రతిభకు గుర్తింపు

**పీలేరు మేజర్ న్యూస్ :** తిరుపతి రీజినల్ సైన్స్ సెంటర్ మరియు తిరుపతి బాలోత్సవం సంయుక్త ఆధ్వర్యంలో రీజినల్ సైన్స్ సెంటర్, తిరుపతిలో డిసెంబర్ 6వ, 7వ తేదీల్లో రెండు రోజుల పాటు 4వ పిల్లల విజ్ఞానోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ విజ్ఞానోత్సవంలో భాగంగా సైన్స్ ఫెయిర్, సైన్స్ డ్రామా, ఐడియాథోన్ వంటి పలు పోటీలు నిర్వహించగా, వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ పోటీల్లో పీలేరు శ్రీభువన విద్యాలయానికి చెందిన విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. ‘ఐడియాథోన్’ పోటీలో కారుణ్య ప్రతిభ చాటి బహుమతి సాధించగా, సైన్స్ ఎక్స్పోలో అక్షర, తీర్థ రెడ్డి తమ వినూత్న సైన్స్ నమూనాలతో జడ్జీలను ఆకట్టుకొని మొత్తం మూడు పోటీల్లో రెండు బహుమతులు కైవసం చేసుకున్నారు.ఈ సందర్భంగా శ్రీభువన విద్యాలయం ప్రిన్సిపల్ గుణ లక్ష్మి మాట్లాడుతూ, విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, సృజనాత్మక ఆలోచనలు పెంపొందించేందుకు ఇటువంటి విజ్ఞానోత్సవాలు ఎంతో దోహదపడతాయని అన్నారు. తమ పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొని బహుమతులు సాధించడం గర్వకారణమని పేర్కొన్నారు. ఈ విజయానికి కృషి చేసిన విద్యార్థులను, ఉపాధ్యాయులను ఆమె ప్రత్యేకంగా అభినందించారు.



# ప్రధానితో మాట్లాడే సువర్ణ అవకాశం

పరీక్షా పే చర్చ-2026'కు ఆహ్వానం – డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ తిరుపతి శ్రీనివాస్ వెల్లడి




**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** బోర్డు పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులతో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేరుగా మాట్లాడే ప్రతిష్టాత్మక కార్యక్రమం పరీక్షా పే చర్చ-2026 లో పాల్గొనేందుకు విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులను ఆహ్వానిస్తున్నట్లు డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ తిరుపతి శ్రీనివాస్ తెలిపారు. సోమవారం ఉదయం డైట్ ప్రాంగణంలో పరీక్షా పే చర్చ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఈ కార్యక్రమానికి నోడల్ ఆఫీసర్‌గా ఉన్న జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ సుబ్రహ్మణ్యం ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. దేశ వ్యాప్తంగా విద్యార్థుల్లో పరీక్షలపై ఉన్న భయాన్ని తొలగించి, ఆత్మవిశ్వాసం పెంపొందించడమే ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ పరీక్ష పే చర్చ కార్యక్రమంలో 6వ తరగతి నుంచి12వతరగతివరకు చదువుతున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొనవచ్చని పేర్కొన్నారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ డిసెంబర్ 1, 2025 నుంచి ప్రారంభమై 2026 జనవరి 11 వరకు కొనసాగుతుందని తెలిపారు. చర్చలో పాల్గొనదలుచుకున్నవారు. వెబ్‌సైట్‌ను సందర్శించి తమ వివరాలు నమోదు చేయాలని తెలిపారు. ఇచ్చిన థీమ్స్ లలో ఒకదానిని ఎంచుకొని 500 అక్షరాలలోపు ఉండే విధంగా ఒక ప్రశ్న లేదా అభిప్రాయాన్ని తెలపాల న్నారు. వాటిలో ఉత్తమ ప్రశ్న లేదా అభిప్రాయాన్ని ఎంపిక చేస్తారని, అలా ఎంపికైన అభ్యర్థులకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో నేరుగా మాట్లాడే అవకాశం లభిస్తుందని చెప్పారు.అంతేకాక పరీక్ష పే చర్చ కోసం రిజిస్ట్రేషన్ పూర్తి చేసిన ప్రతి ఒక్కరికీ జనవరి 12 నుంచిప్రశంసాపత్రాలుఅందుబాటులో ఉంటాయని తెలిపారు. అదేవిధంగా ప్రత్యేక సర్టిఫికెట్లు, ‘ఎగ్జామ్ వారియర్స్’ కిట్‌లు బహుమతులుగా అందజేస్తామని వెల్లడించారు. ఈ సువర్ణావకాశాన్ని విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులందరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డైట్ ఇన్‌చార్జ్ ప్రిన్సిపల్ మడితాటి నరసింహ రెడ్డి, అధ్యాపకులు శివ భాస్కర్, గిరిబాబు యాదవ్, ఆంగ్ల ఉపాధ్యాయులు పరశురాం, విద్యార్థులు పాల్గొన్నారు.

# అధికార పార్టీ చేసే తప్పులను ప్రశ్నిస్తే దాడులా

▪ ప్రజాస్వామ్యం పై ముసుగు దొంగల దాడులు ▪ వైఎస్ఆర్ సీపీ వారిపై దాడి చేసిన నిందితులను అరెస్ట్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలి



**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్ :** అధికార పార్టీ తప్పులను ప్రశ్నించిన వారిపై దాడులా చేయడం ఏంటని వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. రాయచోటిలో వైఎస్ఆర్ సీపీ వర్గీయులపై జరుగుతున్న దాడులపై సోమవారం రాయచోటి లోని ఎస్ పి కార్యాలయానికి వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు, ఎంఎల్ఏ ఆకేపాటి అమరనాథ రెడ్డి లు వెళ్లి ఎస్పి, రజ్ కునుబిల్లికి వినతి త్రం సమర్పించి, పూర్తి విషయాలను వివరించారు. అనంతరం మీడియా తో శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ నాలుగు రోజుల క్రితం బీసీ నాయకుడు విజయ భాస్కర్‌పై జరిగిన పాశవిక దాడి రాయచోటి పరిస్థితులపై ఆయనఆవేదనవ్యక్తం చేశారు. దాడి చేసి, తీవ్రమైన గాయాలతోపడిపోయిన మనిషి ఫోటోలు తీసుకుని పరారయిన నిందితుల చర్య దారుణమన్నారు.

బిసి లనే టార్గెట్ చేసుకుని దాడులు... ఇది ఒక వ్యక్తిపై దాడి కాదు ఇది ఒక వర్గాన్ని లక్ష్యంగా చేసుకుని చేపడుతున్న రాజకీయ దాడుల పరంపర. ప్రజల్లో భయపెట్టే వాతావరణం స ృష్టించడం లక్ష్యం. ఈ రీతిలో ఓ మనిషిని హింసించడం ఎంతవరకు న్యాయం అని ప్రశ్నించారు. తాజా ఘటనలపై జిల్లా ఎస్పీకి వివరంగా ఫిర్యాదు చేసినట్లుఆయన చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే బీసీనేత వండాడివెంకటేశ్వర్ల ఇంటిపై దాడి, జడ్పిటిసిర మాదేవి,మాజీ ఎంపీపీ రెడ్డేయ్య ఇంటిపై దాడి జరిగిందని, అలాగే మైనారిటీ కౌన్సిలర్ల పై దాడులు జరిగాయన్నారు. తరచూ జరుగుతున్న హింసాఘటనలకుఇప్పటివరకుఒకరుకూడా అరెస్టు కాకపోవడం విచారకరమని అన్నారు. వైఎస్ఆర్ సిపికార్యకర్తలు,నాయకులపై దాడులు జరుగుతున్నా పోలీసులు పట్టించుకోవడం లేదన్నారు.

ముసుగులు వేసుకుని దాడులు చేయడం ఏమిటి...ముసుగుల విధానం ఏంటి? ముఖం దాచుకుని దాడులు చేయడం ఏమిటి? ఇలా బెదిరిస్తే మేము భయపడతామా?" అని శ్రీకాంత్ రెడ్డి ప్రభుత్వాన్ని నిలదీశారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించే ప్రజల గొంతును అణగదొక్కడానికి బలప్రయోగం చేసుకోవడం ప్రజాస్వామ్య పరాభవమని అన్నారు. ఎస్పీతోజరిగిన సమావేశంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్టుగా తెలిపారు. సంయమనంతోఉన్నాం కానీ నమ్మకం కోల్పోయే పరిస్థితులు వస్తే మేమూ స్పందించాల్సిందే" అని శ్రీకాంత్ రెడ్డి హెచ్చరించారు. భవిష్యత్తులో ఎవ్వరైనా ఇలాంటి దాడులు చేయాలనే ఆలోచన కూడా రాకుండా నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని శ్రీకాంత్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష,మాజీ డిసిఎంఎస్ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి, గాలివీడు మండల వైఎస్ఆర్ సిపి కన్వీనర్ మిట్టపల్లె యదుభూషన్ రెడ్డి, లక్కిరెడ్డిపల్లె మాజీ ఎంపిపి అంపాబత్తిన రెడ్డెయ్య, వైఎస్ఆర్‌సీపీ రాయచోటి పట్టణ అధ్యక్షుడు నవాజ్, వైఎస్ఆర్ సీపీ మైనారిటీ జిల్లా అధ్యక్షుడు బేపారి మహమ్మద్ ఖాన్,గాలివీడు మాజీ వైస్ ఎంపిపి రమేష్ రెడ్డి, బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి విజయ భాస్కర్, కౌన్సిలర్లు కొలిమి చాన్ బాష, షబ్బీర్, గౌస్ ఖాన్, మహేష్ రెడ్డి, ఆల్తాఫ్, సుగవాసి శ్యామ్, మేధావుల ఫోరమ్ కన్వీనర్ జానం రవీంద్ర యాదవ్,అన్నా సలీం,జిఎం డి ఇర్షాద్, కొత్తిమీర ప్రసాద్, జెసిఎస్ కన్వీనర్ వడ్డీ వెంకట రమణా రెడ్డి,వాసుదేవ రెడ్డి, ట్రేడ్‌యూనియన్ చిన్న సంజీవయ్య, వాల్మీకి సంఘ జిల్లా అధ్యక్షుడు గువ్వల బుజ్జిబాబు, బీసీ సెల్ కన్వీనర్ నాగరాజు యాదవ్, పేయల శివశంకర యాదవ్, మైనారిటీ సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నవాజ్ క్రిష్, మాజీ కౌన్సిలర్ ఆనంద రెడ్డి, జిల్లా మైనారిటీ కార్యదర్శి నియాజ్, సోషల్ మీడియా జిల్లా అధ్యక్షుడు నరేష్ స్వామి, బీసీ యువజన నాయకుడు రమేష్, శాలివాహన సంఘ జిల్లా అధ్యక్షుడు నాగేంద్ర, సురేష్ రెడ్డి, గజేంద్రరెడ్డి, రాచపల్లె మహేశ్వర రెడ్డి,ఖలీల్, బార్ సిద్దారెడ్డి, అమీర్,జావీద్ మల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# జిల్లా కేంద్రం కోసం విద్యార్థులు భారీ ఎత్తున ర్యాలీ

**రాజంపేట మేజర్‌న్యూస్:** రాజంపేట జిల్లా కేంద్రం సాధన సమితి ఆధ్వర్యంలో రాజంపేట డిగ్రీ మరియు ఇంటర్మీడియట్ విద్యార్థిని, విద్యార్థులు సోమవారం రాజంపేట జిల్లా కేంద్రం చేయాలని డిగ్రీ కాలేజ్ దగ్గర నుంచి భారీ ఎత్తున ర్యాలీతో నినాదాలు చేస్తూ ఓరెత్తిస్తూ స్వచ్ఛందంగా ప్రజలు జేఏసీ నాయకులతో రాజంపేట సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీగా వచ్చి రాజంపేట జిల్లా కేంద్రం చేయాలని గ్రీవెన్స్ సెల్ లో (పీజేఆర్ లో) సబ్ కలెక్టర్ భావనకు వినతి పత్రం ఇచ్చి ప్రభుత్వానికి జిల్లా కేంద్రం చేసే విధంగా కృషిచేయమని విద్యార్థులు జేఏసీ నాయకులు కోరడం జరిగింది. సబ్ కలెక్టర్ భావన జిల్లా కలెక్టర్ కి దృష్టికి తీసుకెళ్తాను అని తెలియ జేయడం జరిగింది జేఏసీ సభ్యులు విద్యార్థులుసబ్ కలెక్టర్ కి ధన్యవాదాలు తెలియ జేశారు. జేఏసీ సభ్యులు పూల భాస్కర్,ప్రభాకర్‌నాయుడు, చిట్వేల్ రవి కుమార్, బాబు, రాజశేఖర్ నాయక్, చల్లా సుధాకర్, శ్రీనివాసులు నాయుడు, హరీశ్, అలీ, ఈశ్వరయ్య, రాజశేఖర్‌నాయక్, డిఎస్ రావు, సికిందర్, విద్యార్థి సంఘనాయకులు విద్యార్థులు, విద్యార్థినిలు కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు ప్రజలు విద్యార్థులు విద్యార్థినిలు స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




# మిట్స్ యూనివర్శిటీలో ప్రారంభమైన మూడురోజుల వర్క్‌షాప్

వైస్ ఛాన్సలర్ డాక్టర్ సి.యువరాజ్ వెల్లడి



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లె సమీపం లోని మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ నందు ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగంవారుఐ.ఈ.ఈ.ఈ కమ్యూనికేషన్ సొసైటీ స్టూడెంట్ చాప్టర్ వారి సహకారంతో "అడ్వాన్సెస్ ఇన్ వైర్లెస్ కనెక్టివిటీ : టెక్నాలజీస్,సిస్టమ్స్ అండ్ నెట్‌వర్క్ ఎవల్యూషన్" అనే అంశంపై మూడు రోజుల వర్క్‌షాప్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి వర్చువల్ పద్ధతిలో అంతర్జాతీయ నిపుణులు ప్రొఫెసర్ బిఘ్నరాజ్ పనిగ్రాహి (నోకియా, బెంగళూరు),ప్రొఫెసర్ పెరిక్లిస్ చట్జిమిసియాస్ (ఇంటర్నేషనల్ హెలెనిక్ యూనివర్సిటీ – గ్రీస్) ,ప్రొఫెసర్ కార్లో ఫిస్చియోన్ (కె.టి.ఎచ్ రాయల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ – స్వీడన్),ప్రొఫెసర్. పేయింగ్ ఝు (హువాయ్ టెక్నాలజీస్ లిమిటెడ్ – చైనా) ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ సి.యువరాజ్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న కనెక్టివిటీ టెక్నాలజీల గురించి విద్యార్థులు,పరిశోధకులు మరియు పరిశ్రమ నిపుణులు అవగాహన పెంచుకోవడం చాలా ముఖ్యమని తెలిపారు. 5జి,ఓపెన్ రేడియో యాక్సిస్ నెట్వర్క్,ఇంటర్నెట్ అఫ్ థింగ్స్,క్లౌడ్-నేటివ్‌నెట్‌వర్కింగ్,మల్టిపుల్‌ఇన్పుట్‌అండ్ మల్టిపుల్ అవుట్ ఫుట్ యాంటెన్నా వ్యవస్థలు ,మెషిన్ టైప్ కమ్యూనికేషన్స్ వంటి విభాగాలు భవిష్యత్ కమ్యూనికేషన్ వ్యవస్థల్లో కీలకపాత్ర పోషించనున్నాయని నిపుణులు పేర్కొన్నారు. డిజిటల్ ట్రాన్స్‌ఫార్మేషన్ వేగవంతం అవుతున్న నేపథ్యంలో అధిక నాణ్యత గల కనెక్టివిటీ, సామర్థ్యం,భద్రత మరియు సుస్థిరతపై దృష్టిసారించే ఈ సాంకేతికతలు ప్రపంచంలో కొత్త అవకాశాలకు దారి తీస్తాయనన్నారు. భవిష్యత్తులో6జివంటి సాంకేతిక పరిణామాలతో వైర్‌లెస్ నెట్‌వర్క్‌లు మనిషి,యంత్ర సంబంధాలనుమరింతసులభతరం చేసి ప్రపంచాన్ని స్మార్ట్‌గా మార్చే దిశగా పరిశోధనలపై విద్యా ర్థులు అధ్యాపకులు దృష్టిసారించాలని నిపుణులు తెలిపారు. ఈ కార్యక్రమానికి అంతర్జాతీ య స్థాయిలో 150 మందికిపైగా విద్యార్థులు అధ్యాపకులు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలోడీన్ – ఇంటర్నేషనల్ రిలేషన్స్ డాక్టర్ శ్రీమంత బసు,ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామనాథన్, విభాగాధిపతి డాక్టర్ ఎస్.రాజశేఖరన్,మేనేజర్ – ఇంటర్నేషనల్ రిలేషన్స్ విజయలక్ష్మి,కో-ఆర్డినేటర్స్ డాక్టర్ అరవిందరాజ్, డాక్టర్ జి.నాగాశ్వేత విద్యార్థులు పాల్గొన్నారు.



# గణనాధుని సంకటహర చతుర్థి పూజలు

భద్రకాళీ సమేత వీరభద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు







**చిట్వేలి, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రంలోని పాత చిట్వేలి కోటలో వెలసిన భద్రకాళి సమేత వీరభద్ర స్వామి, ఆలయంలో కొలువుతీరిన గణనాథుడు సంకటహరచతుర్థిసందర్భంగా సోమవారం,సాయంత్రం6 గంటలకు సంకటహరచతుర్థిపూజలునిర్వహించారు. గణనాధునినామాలు జపిస్తూ విశేషపూజారి కార్యక్రమాలు రెండుగంటలపాటుజరిగాయి. భద్రకాళివీరభద్రుడికి ఉగ్రరూపం లో స్వామి అమ్మవార్లు దర్శనమిచ్చారు. వేప మండలు నిమ్మ పండ్లతో అలంకరించారు. విశేషపూజలుఅనంతరంమహా మంగళహారతి ఆలయానికి విచ్చేసినభక్తులకుతీర్థప్రసాదాలు వినియోగాన్ని నిర్వహించి భక్తులకు అందజేశారు.

# లోక్ అదాలత్ సద్వినియోగం చేసుకోండి



**పీలేరు మేజర్‌న్యూస్ :** కోర్టు ఆవరణంలో ఈ నెల 13వ తేదీన అనగా రెండవ శనివారం జాతీయ లోక్ అదాలత్ సద్వినియోగం చేసుకోండి. జియా ఉద్దీన్ షేక్. పీలేరు కోర్టు ఆవరణములో శనివారం ఉదయం 10:30 నుండి సాయంత్రం ఐదు గంటల వరకు జాతీయ లోక్ అదాలత్ నిర్వహించినట్టు న్యాయమూర్తితెలియజేశారు. జిల్లాఈజాతీయలోక్‌అదాలత్‌లో న్యాయవాదులు, ఇన్సూరెన్స్‌అధికారులు,ప్రజలు ప్రతి ఒక్కరూ సహకరించాలని తెలియజేశారు, ఈజాతీయలోక్‌అదాలత్‌లో ఎక్కువరాజికికాదగినక్రిమినల్‌కేసులను పరిష్కరించుకోవాలనికోరారు. పోలీస్ అధికారులతో మీటింగ్ నిర్వహించడం జరిగింది.

# కేంద్ర ప్రభుత్వ బీమా పథకాలను సద్వినియం చేసుకోండి

**గాలివీడు,మేజర్‌న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ రకాల బీమాపథకాలనుసద్వినియోగంచేసుకోవాలని కడప అసిస్టెంట్ సూపరిండెంట్ ఆఫ్ పోస్ట్ ఆఫీసర్ విజయ భాస్కర్ పేర్కొన్నారు. సోమవారం గాలివీడు పోస్ట్ ఆఫీస్ లో ఏర్పాటుచేసిన సమావేశంలో వివిధ రకాల పోస్టల్ బీమా పథకాల గురించిప్రజలకుఅవగాహనకల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మహా బీమా సంకల్పం, మరియు పోస్టల్ బీమా, పథకాలు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అందజేస్తున్న పోస్టల్ బీమా పథకాల గురించి ప్రజలలో అవగాహన కల్పించాలని తమ సిబ్బందికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కడప డివిజన్ డెవలప్మెంట్ ఆఫీసర్ మున్ ఆఫ్, రాయచోటి సబ్ డివిజన్ అధికారి హరినాధ, స్థానిక పోస్టల్ సిబ్బంది రమణ, సాయి, పవన్ రాజు, నవ్య రెడ్డి పాల్గొన్నారు.



## బండకిందపల్లెని పంచాయతీ కేంద్రం చేయాలి

– సబ్ కలెక్టరుకు గ్రామస్తుల విజ్ఞప్తి



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** బండకిందపల్లెని పంచాయతీ కేంద్రం చేయాలని సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణికి సోమవారం గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు.ఈ సందరరేగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం బండకిందపల్లె కోటవారిపల్లె పంచాయతీలో భాగంగా ఉందన్నారు.అయితే 150 మైలు నుండి బండకిందపల్లె మీదుగా దాదాపు 8 పల్లెలు ఉన్నాయని,ఈ పల్లెలు అన్నింటికీ బండకిందపల్లి పంచాయతీ కేంద్రం అయితే అనుకూలంగా ఉంటుందన్నారు.ప్రస్తుతం పంచాయతీ కేంద్రమైన కోటవారిపల్లి కాస్త దూరంగా ఉండడం,సరైన రహదారి సౌకర్యం లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. సచివాలయం,పంచాయతీ కేంద్రాలకు వెళ్లడానికి అనుకూలత తక్కువన్నారు.కావున బండకిందపల్లిని పంచాయతీ కేంద్రంగా ఏర్పాటు చేస్తే అందరికీ ఆమోదయోగ్యంగా ఉంటుందన్నారు.అధికారులు స్పందించి ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని బండకిందపల్లెని పంచాయతీ కేంద్రం చేయాలని కోరారు.అదేవిధంగా 150 మైలు నుండి బండకిందపల్లెకి రహదారి దురరేంగా ఉందని,ద్విచక్ర వాహనాలు,ఇతర వాహనదారులు రాకపోకలకు తీవ్ర అవస్థలు పడుతున్నారన్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి రహదారికి మరమ్మత్తులు చేయాలని కోరారు.

## రాష్ట్ర స్థాయి కౌశల్ పోటీలకు బోయన పల్లె విద్యార్థిని ఏం.గోపిక



**రాజంపేట, మేజర్‌న్యూస్:** భారతీయ విజ్ఞానమండలి ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలోనిర్వహించినకౌశల్ క్విజ్ పోటీల లో అన్నమయ్య జిల్లా పి.యం.శ్రీ. ఎస్ జె ఎస్ ఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాజంపేట మండలంలోని బోయినపల్లి 8వ తరగతి విద్యార్థినీ ఎం. గోపిక జిల్లా స్థాయి నుంచి రాష్ట్రస్థాయికి క్విజ్ పోటీలకు ఎంఎకయ్యింది.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.భారతి మరియు పాఠశాల సిబ్బంది జిల్లా స్థాయి నుంచి రాష్ట్రస్థాయికి ఎంపిక అయ్యిన ఏం. గోపిక ను కౌశల్ గైడ్ టీచరు వ్యవహరించిన భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు రాజయ్య ను అభినందించారు.

## శరవేగంగా "నాన్న డైరీ" చిత్ర నిర్మాణం

**పీలేరు మేజర్‌న్యూస్** : పీలేరు పరిసరాల్లో "నాన్న డైరీ" చిత్ర నిర్మాణం శరవేగంగా జరుగుతోంది. పివిఆర్ సినీక్రియేషన్స్ బ్యానర్లో నిర్మాత కోటి పాలకుంట చిత్ర నిర్మాణాన్ని చేపట్టారు. సోమవారం పీలేరులో మీడియాతో నిర్మాతమాట్లాడుతూమధ్యతరగతి కుటుంబ జీవితాన్ని ఇతివృత్తంగా తీసుకుని, ఓ తండ్రీ కొడుకుల ఎమోషనల్ సెంటిమెంట్స్‌తో "నాన్న డైరీ" టైటిల్ కు ప్రతిపేజీవెనక ఓ కన్నీటిగాథ సబ్ టైటిల్‌గా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నామన్నారు. గత నెల 17వ తేదీ నుంచి పీలేరు, సదుం మండలాల పరిధిలోని వేర్వేరు ప్రాంతాల్లో చిత్రం రెగ్యులర్ షూటింగ్ చేస్తున్నట్లు మీడియాకు తెలియజేశారు.పీలేరుప్రాంతకళాకారులనుప్రోత్సహిస్తూ ఈ చిత్రంలో నటించేందుకు అవకాశం కల్పిస్తున్నామని అన్నారు. ఈ చిత్రానికి ఆనంద్ తంగేళ్ల కథ, మాటలు సమకూర్చగా స్క్రీన్ ప్లే, దర్శకత్వం బాధ్యతలను సురేష్ గండికోట, సహ దర్శకుడిగా సుహేల్, అసోసియేట్ గా బన్నీ, కెమెరా, ఎడిటింగ్ ఎఆర్ రాఖీ అందిస్తున్నారన్నారు. ఈ చిత్రం ప్రధాన పాత్రలో 'ఆల్ ది బెస్ట్' ఖాదర్, చాను, ఇతర పాత్రల్లో బాబ్జాన్,అమ్ములు,తరిగొండ రాధాకృష్ణ, నటిస్తున్నారు.



## వెలుగు సంస్థలో విభిన్న ప్రతిభావంతుల వారోత్సవాలు

– హాజరైన మదనపల్లె డీఎస్పీ ఎస్.మహేంద్ర



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్** : మదనపల్లె మండలం,కోళ్లబైలు పంచాయతీ,అమ్మచెరువుమిట్ట నందు వెలుగు సంస్థ ప్రత్యేక పాఠశాలలో విభిన్న ప్రతిభావంతుల వారోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి.సోమవారంజరిగిన కార్యక్రమానికి మదనపల్లె డీఎస్పీ ఎస్.మహేంద్ర ముఖ్య అతిథిగా విచ్చేయగా వెలుగు సెక్రటరీ ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి పుష్ప గుచ్ఛాలను అందించి స్వాగతం పలికారు.వెలుగు వార్డెన్ స్వీటీ ఈ సందర్బంగా మాట్లాడుతూ వెలుగు సంస్థకు ముఖ్య అతిధిగా విచ్చేసిన మదనపల్లె డీఎస్పీ మహేంద్రకి వెలుగు సంస్థ ప్రత్యేక పాఠశాలలోని చిన్నారి ఆష్మాకు వెలుగు సంస్థ తరపున సహాయం కోరగా తమ పరిధిలో లేనప్పటికీ,తాను ముందుండి సహాయం చేస్తానని చెప్పడం పట్ల వెలుగు సంస్థ తరపున కృతజ్ఞతలు తెలిపారు .ప్రినిసిపాల్ లీనా కుమారి మాట్లాడుతూ వెలుగు కార్యకలాపాలను వివరించారు.మదనపల్లె పట్టణ పోలీస్ వారికి ఏదైనా అవగాహనా సదస్సులకు వెలుగు వాహనాన్ని ఉపయోగించుకోవచ్చునని తెలిపారు. అలాగే ఎవరికైన వీల్ చైర్ అవసరం ఉన్నవారికీ వెలుగు సంస్థకు సిఫారసు చేయవచ్చునని తెలిపారు. వృద్ధాశ్రమం సోషల్ వర్కర్ గీత మాట్లాడుతూ వెలుగు వృద్దశ్రమం యొక్క కార్యకలాపాలను వివరించారు.అనంతరం మదనపల్లె డీఎస్పీ మహేంద్ర మాట్లాడుతూ ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని పురస్కరించుకొని వెలుగు సంస్థకు రావడం చాల సంతోషంగా ఉందన్నారు.ఎంతో మంది దివ్యాంగులకు, వృద్దులకు ఆశ్రయంకల్పిస్తున్నవెలుగుసంస్థ సేవలు ఆదర్శనీయమన్నారు.ఇలాంటి వెలుగు సంస్థకు ఎలాంటి సహాయం కావాలన్నా చేస్తామని తెలిపారు.వెలుగు సంస్థ దివ్యాంగులు మరియు వృద్ధుల జీవితాలలో వెలుగును నింపుతున్న సెక్రెటరీ ఎం.ఉదయ్ మోహన్ రెడ్డిని,వెలుగు సిబ్బందిసేవలనుకొనియాడారు.వెలుగు చిన్నారులు నృత్య ప్రదర్శన,యోగా విన్యాసాలతో అందరిని అలరించారు.చివరగా వెలుగు మూగ బదిరులకు హియరింగ్ హెయిడ్స్, అంగ వైకల్యంతో బాధ పడుతున్న చిన్నారులకు వీల్ చైర్లను అందజేశారు. వెలుగు చిన్నారులు, సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వెలుగు ట్రెజరర్ రఘునాథ్ రెడ్డి,వెలుగు వృద్ధాశ్రమం సూపరింటెండెంట్ ఎం.ఉదయ్ కుమార్ రెడ్డి,కన్వీనర్ భాగ్యలక్ష్మి,ఈసీ మెంబర్ సుజాత, వెలుగు చిన్నారులు,సిబ్బంది పాల్గొన్నారు.



## ఒంటిమిట్ట సిద్ధవటం కోసం ఉధృతమవుతున్న ఉద్యమం

- ముచ్చటగా మూడవ రోజుకు చేరిన జేఏసీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు
- తెలుగుదేశం పార్టీ పార్లమెంటు ఉపాధ్యక్షుడు పుత్తా రామచంద్రయ్య

**ఒంటిమిట్ట,మేజర్ న్యూస్ :** ఒంటిమిట్టను కడప జిల్లాలోనే కొనసాగించాలి.. రాయచోటిని జిల్లా కేంద్రంగా ప్రకటించే ప్రతిపాదనను వెంటనే రద్దు చేయాలి.. అంటూ ఒంటిమిట్ట జేఏసీ ఆధ్వర్యంలో ప్రారంభమైన రిలే నిరాహార దీక్షలు రెండో రోజుకు చేరుకున్నాయి. ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొనడంతో ఉద్యమం రోజు రోజుకు ఉధృత రూపం దాల్చుతోంది. మండలంలోని వివిధ గ్రామాల నుంచి ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చి దీక్షలో పాల్గొంటున్న వారితో కలిసి నిలబడి సంఘీభావం తెలుపుతున్నారు. రెండవరోజు నిర్వహించిన రిలే నిరాహార దీక్షలో కట్టా యానాదయ్య, చల్లా రోశయ్య, కట్ట చలపతి, నంద్యాల వెంకటేష్, అవసాని రమణయ్య, చినబాబు లు పాల్గొని తమ నిరసనను వ్యక్తం చేశారు. ఉదయం నుంచే దీక్షా ప్రాంగణంలో కూర్చుని మౌనంగా, క్రమశిక్షణతో నిరసన కొనసాగించారు. వీరిని చూసి స్థానిక ప్రజలు,యువత, పెద్ద సంఖ్యలో తరలివచ్చి ధైర్యం చెబుతూ వారికి మద్దతు పలికారు. సంఘీ భావం తెలిపిన నాయకులు ఈ దీక్షా శిబిరాన్ని అడ్వకేట్ రామదాసు, కొత్తపల్లి బొబ్బిలి రాయుడు, గెడ్డం నాగేశ్వర్ రెడ్డి, అలాగే సిద్ధవటం మండలంనుంచిపుత్త రామ చంద్రయ్య, చంద్రలు సందర్శించి దీక్షలో పాల్గొన్న వారిని అభినందించారు. వారు మాట్లాడుతూ, ఒంటిమిట్టకు కడప జిల్లాతో చారిత్రక, సాంస్కృతిక, పరిపాలనా పరమైన బలమైన అనుబంధం ఉందని, దాన్ని విస్మరించి తీసుకునేఏ నిర్ణయమైనా ప్రజా వ్యతిరేకమేనని స్పష్టం చేశారు. ఒంటిమిట్ట ప్రజల న్యాయమైన



డిమాండ్‌ను ప్రభుత్వం గౌరవించాల్సిందేనని వారు హెచ్చరించారు. నినాదాలతో దద్దరిల్లిన దీక్షా శిబిరం : దీక్షా ప్రాంతమంతా 'వద్దురా... వద్దురా.. రాయచోటి వద్దురా.., ఒంటిమిట్ట కడప జిల్లాకే కావాలి', 'ప్రజల మాటే తుది తీర్పు' వంటి నినాదాలతోమార్మోగింది. ఈ నినాదాలు విన్న ప్రతి ఒక్కరి గుండెల్లో ఒంటిమిట్ట పట్ల ఉన్న అనుబంధం, ఆవేదన స్పష్టంగా కనిపించింది. ఈ ఉద్యమం ఇక వ్యక్తిగతమైంది కాదని, సామూహిక ప్రజా ఉద్యమంగా మారిందని పరిసర ప్రాంతాల్లో చర్చ జరుగుతోంది. డిమాండ్లు నెరవేర్చే వరకు పోరాటం జేఏసీ నాయకులు మాట్లాడుతూ, ప్రభుత్వం నుంచి స్పష్టమైన ప్రకటన వచ్చేవరకు ఈ రిలే నిరాహార దీక్షలు ఆగవని తెలిపారు. అవసరమైతే రాస్తా రోకోలు, బంద్‌లు, మహాధర్నాలు వంటి తదుపరి దశ ఉద్యమాలకు కూడా సిద్ధంగా ఉన్నామని స్పష్టంచేశారు. ఒంటిమిట్ట, సిద్ధవటం మండలాలు ఎట్టి పరిస్థితుల్లోనూ కడప జిల్లాలోనే కొనసాగాలని తమ లక్ష్యమని, ప్రజలే తమ బలమని వారు ధీమా వ్యక్తం చేశారు. అలాకానిపక్షంలో రాజంపేట జిల్లా కేంద్రం చేయాలని స్పష్టమైన డిమాండ్ చేశారు.

## సహకార ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి : ధర్నాలో ఉద్యోగుల డిమాండ్

**రాయచోటి రూరల్, మేజర్ న్యూస్:** సహకార శాఖ ఉద్యోగులు ఎదుర్కొంటున్న అనేక రకాల సమ స్యలను సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆ శాఖ ఉద్యోగులు డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని కడప జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ ఎదుట ఉద్యోగులు ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందరరేగా ఏపీ పీఏసీఎస్ ఎంప్లాయిస్ అసోసి యేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుప్పం రెడ్డి బాబు, రాష్ట్ర కార్యదర్శి వేల్పుల ఆంజనేయులు మాట్లా డుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర వ్యవ సాయ సహకారసంఘ ఉద్యోగులు ఈనెల 6వ తేదీ నుండి ఆందోళన కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. తమ సమస్యల పరిష్కారంలో ఉన్నతాధికారులు నిర్లక్ష్యం వహిస్తుండడం దారుణం అన్నారు. జీవో నెంబర్ 36 ను వెంటన్ అమలుచేసి ఉద్యోగులకు ప్రొసీడింగ్స్ఇచ్చిడిఎల్ఎఫ్ఏర్పాటుచేసి జీతభత్యాలు చెల్లించాలనికోరారు.2019, 24 వేతన సవరణలు పెండింగ్లో ఉన్న కారణంగా వాటిని సవరించి మద్యంతర భృతిని ఇవ్వాల న్నారు. గ్రాడ్యుటీ చట్టాన్ని ఏమైనా చేసి చట్టప్రకారం చెల్లింపులు



చేయాలి. ఉద్యోగుల పదవీ విరమణ వయసు 62 సంవత్సరాలకు పెంచాలన్నారు. 5 ఐదు లక్షలకు తక్కువ కాకుండా ఆరోగ్య భీమారం కల్పించాలన్నారు.సమస్యలనుసత్యరమే పరిష్కరించని పక్షంలో ఈ నెల 15న జిల్లా కేంద్ర సహకార బ్యాంకుల వద్ద ధర్నా కార్యక్రమం ఉంటుందన్నారు. 29న చలో విజయవాడ కార్యక్రమం ఉంటుంద న్నారు. జనవరి 3నుంచి26 వరకు అన్ని జిల్లాల ఉద్యోగుల ఆందోళనలు పూర్తయ్య వరకు విజయవాడ ధర్నా చౌక్ వద్ద నిరాహార దీక్షలు ఉంటాయన్నారు. జిల్లాలనిరాహారరిలే నిరాహార దీక్షలు పూర్తయినంత అనంతరం ఆమరణ నిరాహార దీక్షలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో రాయచోటి, సహకార బ్రాంచ్ పరిధిలోని సంఘం సిబ్బంది, సుండుపల్లి తిమ్మసముద్రం ఫ్యాక్స్ సంఘం సిబ్బందిలు నల్ల బ్యాడ్జీలు ధరించి ధర్నా నిర్వహించారు.ఏపీప్యాక్స్ ఎంప్లాయిస్ అసోసియే ౦షన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుప్పం రెడ్డి బాబు, రాష్ట్ర కార్యదర్శి వేల్పుల ఆంజనేయులు, రాష్ట్ర కమిటీ సభ్యులు సాబ్ జాన్, అన్నమయ్య జిల్లా కన్వీనర్ జాఫర్ వలి, సంఘ సిబ్బందివీరశేఖర్‌రాజు,రాఘవేందర్‌రెడ్డి, మదన వేణి ,సాయి,వీరభద్రస్వామి , నరేష్, శ్రీనివాసులు, అన్సర్,హరినాథ్,ఇందాద్,శ్రీరాములు, రవికుమార్, నాగమణి, భూపాల్ రెడ్డి , మురగంద్రాజు చంద్రశేఖర్,వెంకటరమణ, సాయి , నరసింహులు ,జేడీ లక్ష్మీనారాయణ తదితరు లు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి ప్రజలకు ఓ వరం

## 24 మందికి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే అరవ శ్రీధర్, ముక్కా సాయి వికాస్ రెడ్డి



**చిట్వేలి,మేజర్‌న్యూస్ :** సీఎం సహాయనిధి తేవడంలో గాని ఆపదలో ఉన్న కుటుంబాన్ని ఆదుకోవడంలో రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్, రైల్వే కోడూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ మొక్క రూపానంద రెడ్డి, ప్రజలపై బాధ్యతల కుటుంబాలపై ప్రత్యేక శ్రద్ధ వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, సీఎం సహాయ నిధి అందించడంలో నియోజకవర్గంలో రాష్ట్రంలోనే రెండవ స్థానాన్ని చేరుకుంది. సోమవారం, చిట్వేలి మండలంలో 24 కుటుంబాల్లో ఒకేరోజు చెక్కులు పంచి బాధ్యత కుటుంబాలకు భరోసాను నింపారు. చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్, టిడిపి యువ నాయకులుముక్క సాయి వికాస్ రెడ్డి, టిడిపి నాయకులు సర్పంచ్ రాజు కుంట నరసింహ, కూటమి నాయకులతో కలిసి 24 కుటుంబాలకు సీఎం సహాయనిది చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం సహాయనిది ప్రజలకు వరమన్నారు. ఆపదలో ఉన్న కుటుంబాలకు అపర్ణ హస్తంలో సహాయనిధి దోహదపడిందన్నారు. ఎప్పుడు ఎన్నడూ లేని విధంగా సహాయ నిధి ప్రజలకు అందించడంలో కూటమి ప్రభుత్వం మన ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ చూపడం మనందరికీ గర్వకారణమన్నారు. బడుగు బలహీన వర్గాల ప్రజలకు అండగా నిలుస్తూ క్షతగాత్రులకు కుటుంబంలో మృతి చెందిన కుటుంబాల్లో మేమున్నామని భరోసా ఇస్తూ సీఎం సహాయనిధి అందిస్తున్న ముఖ్యమంత్రి కి ప్రజల నుండి విశేష స్పందన వస్తుందని తెలియజేశారు. ప్రజల అభివృద్ధి ధ్యేయంగా పాలనను సాగిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, వారి నాయకత్వంలో రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని ఈ సందర్భంగా వారు వెల్లడించారు. రైల్వే కోడూరు నియోజకవర్గం సీఎం సహాయ నిధి అందించడంలో రాష్ట్ర రెండవ స్థానాన్ని కైవసం చేస్తుందన్నారు. దీనికి కారణం మన రాష్ట్ర ముఖ్యమంత్రిని ఈ సందర్భంగా వారు స్పష్టం చేశారు. బాధ్యత కుటుంబాలకు మేమున్నామనే భరోసా నింపుతూ వారికి వెన్నదండగా నిలుస్తున్నామని వారు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మాదాసు నరసింహ, పెద్దంగారి సాయి, బొంతల శివ నాగేశ్వరరావు, మహంకాళి నాగేంద్ర, వడ్డీపల్లి శ్రీనివాసులు, రాజు కుంటబాచి,మద్దూరిమన్మధ, పవన్ రాజు, రియాజ్ ,యానాది రాజు, చెర్లోపల్లి రంగయ్య, తుమ్మ కొండచిరంజీవి,కరీంభాష,సీఎం సహాయ నిధి అందుకున్నకుటుంబాలు తదితరులు పాల్గొన్నారు.




# ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వం ధ్యేయం

- మండల టిడిపి అధ్యక్షుడు బానుగోపాల్ రాజు
- గడికోట గ్రామంలో విస్తృతంగా పర్యటించిన తెదేపా, కూటమి నాయకులు



**వీరబల్లి,మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని వీరబల్లి మండల టిడిపి అధ్యక్షుడు ఎం. భాను గోపాల్ రాజు పేర్కొన్నారు. సోమవారం మండలంలోని గడికోట గ్రామపంచాయతీలో పలు పల్లెలలో విస్తృతంగా తెదేపా నాయకులతో కలిసి కలయితిరిగి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు .మొదట బోడం రాజుగారి పల్లెలో కార్యకర్తలతో సమావేశమయ్యారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి పార్టీల కార్యకర్తలు అందరూ కలిసి ఐకమత్యంగా ఉండి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమం ,అభివృద్ధినీ ప్రజలలోకి విస్తృతంగా తీసుకెళ్లాలన్నారు. అలాగే వైసిపి చేస్తున్న అసత్య ఆరోపణలను తిప్పి కొట్టాలన్నారు. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ సూపర్ హిట్ అందరికీ తెలియజేయాలని సూచించారు. అంతేకాకుండా రాష్ట్రంలో చేపట్టిన అభివృద్ధిని అందరికీ తెలియజేయాలన్నారు. ఈ సందర్భంగా వేల్పుల మిట్ట, ఎర్రపాపి రెడ్డిగారి పల్లి, ఎర్ర పాపి రెడ్డి గారి పల్లె ఎస్ సి కాలనీ ,పేరయ్య గారి పల్లి ఎస్సీ కాలనీలలో పర్యటించి అక్కడ ప్రజలనడిగి సమస్యలను తెలుసుకున్నారు .మంచినీటి సమస్య, రోడ్లు, వీధిలైట్లు ,పింఛన్లు, భూమి సమస్యలు వంటి వాటిని ప్రజలు వారు దృష్టికి తీసుకువచ్చారు. ఆ సమస్యలను ఒక్కొక్కటిగా అన్నింటిని పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ టిడిపి నాయకులు సురేంద్ర రెడ్డి, నాగసుబ్బయ్య నాయుడు, మట్లి సర్పంచ్ నాగార్జున చారి, గ్రామ కమిటీ అధ్యక్షుడు రాజరాజు, సీతారామరాజు, బిజెపి నాయకులు నరేంద్ర, విజయ భాస్కర్, యువ నాయకులు, సికిందర్, రాజేంద్ర రాజు, భూపతి ,రామ్మోహన్, దుర్గం ఆంజనేయులు ,మదనపల్లి సుధాకర్, రమణ,సీకే రామ్మోహన్ రాజు, మాద రామ సుబ్బారెడ్డి, మాదా రవి రెడ్డి, భూపతి రాజు, ఎం మధుసూదన్ రాజు, వంగమల్ల ప్రసాద్ రాజు, నాగప్ప నాయుడు, రామ్మోహన్, శివ,రామానుజులు, అలీ, రాజా ,ఎల్లయ్య, బాలకృష్ణ, రమణ, ఎం. జి ప్రభాకర్ రాజు, కళ్యాణ్ బాబు ,మురళి ,వేల్పుల వెంకటరమణ, రాహుల్ రెడ్డి, సుబ్బయ్య, నాగరాజా,సుబ్బన్న తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా పాగొండ ఖలీల్ అహ్మద్ జన్మదిన వేడుకలు

## – పలు సేవా కార్యక్రమాలతోపాటు అన్నదానం



**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్:** వైఎస్ఆర్సిపి అన్నమయ్య జిల్లా మాజీ ఉపాధ్యక్షులు,బి.కొత్తకోట మండలం మాజీ ఎంపీపీ పాగొండ ఖలీల్ అహ్మద్ జన్మదిన వేడుకలను సోమవారం వైకాపా శ్రేణులు ఘనంగా జరుపుకున్నాయి.ముందుగా భవిత విద్యా కేంద్రం ప్రతిభవంతులు విద్యార్థులు చేత కేక్ కట్ చేసి విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, కార్యకర్తలకు పంచిపెట్టారు.ఇందులో భాగంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్యంగా భవిత విద్యాలయం నందు ప్రతిభవంతులైన పిల్లలకి అన్నదానంతో పాటు, పండ్లు, బ్రెడ్ అందజేశారు. పట్టణంలోని బి.సి కాలనీ నందు బ్రిక్స్ బావాజాన్, బాంబే మోదిన్ ఆధ్వర్యంలో అభిమానులు,పట్టణం నాయకుల సమక్షంలో బాణాసంచా పేల్చి ప్రజలకు స్వీట్లు పంచిపెట్టే కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వైసిపి పట్టణ కన్వీనర్ సి.ఆర్ చిన్నికృష్ణ , వైసిపి మండల అధ్యక్షుడు ప్రదీప్ రెడ్డి,మండల కో – ఆప్షన్ మెంబర్ నాసిర్,వైయస్సార్సీపి ఒకటో సచివాలయం మాజీ కన్వీనర్స్ జి.చాంద్ భాష,వైసిపి నాయకులు,భీమగాని ప్రభాకర్ రెడ్డి,రాయల్ సలీం, సాబు, సబ్జీ,పట్టణ బూత్ కమిటీ అధ్యక్షుడు ఇంతియాజ్, వైసిపి జిల్లా ప్రచార కార్యదర్శి అయుబ్ భాష, గట్లమీద నరసింహనాయుడు,నక్క సంతోష్,సద్దాం,పాగొండ షఫీ, నరసింహ నాయుడు,సాయి,జి.షఫీ,బోయవీధి మంజు, కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ప్రజల సమస్యల పరిష్కారమే పోలీసుల ప్రథమ కర్తవ్యం



**రాయచోటి, మేజర్‌న్యూస్ :** ప్రజల సమస్యల పట్ల పోలీసులు ఎల్లప్పుడూ జవాబుదారీతనంతో మెలిగి, బాధితులకు సత్వర న్యాయం అందించడమే లక్ష్యంగా పనిచేయాలని అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ స్పష్టం చేశారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీర్స్)" కార్యక్రమంలో ఎస్పీ స్వయంగా పాల్గొని, జిల్లా నలుమూలల నుండి వచ్చిన ఫిర్యాదుదారులతో ముఖాముఖి మాట్లాడారు.అనంతరం భూ వివాదాలు, కుటుంబ కలహాలు, సైబర్ నేరాలు వేధింపులపై వచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఓబాధితుల సమస్యలను విన్న వెంటనే, సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, క్షేత్రస్థాయిలో వాస్తవాలను విచారించి తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అర్జీదారులకు న్యాయం జరిగినట్లు నిర్ధారించుకోవడమే కాకుండా, తీసుకున్న చర్యలపై సమగ్ర నివేదికను ప్రధాన కార్యాలయానికి పంపాలని అధికారులకు సూచించారు. అలాగే అక్రమ వడ్డీ వ్యాపారాలు, ఆన్‌లైన్ మోసాలు మరియు మహిళలపై జరుగుతున్నవేధింపుల పట్ల కఠినంగా వ్యవహరించాలని పునరుద్ఘాటించారు.

# ఉపాధి పనులను, తనిఖీ చేసిన ఏపీవో

**సిద్ధవటం,మేజర్‌న్యూస్ :** ఉపాధి హామీ పనులను ఏపీవో నరసింహులు తనిఖీ చేపట్టారు మండలంలోని ఏపీఎస్పీ 11వ పోలీస్ పటాలయంల సోమవారం ఉపాధి హామీ పనులను ఏపీవో నరసింహులు తనిఖీ చేపట్టారు ఈ సందర్భంగా ఆయన సోమవారం మాట్లాడుతూ ఉపాధి హామీ పనుల్లో భాగంగా కొండ ప్రాంతాల్లో కురిసిన వర్షపు నీరు వృధా కాకుండా కాలువ పనులు ఉపాధి కూలీలతో చేపట్టి వర్షపు నీరు భూమిలోకి ఇమిరి పోయేటట్లు పనులు చేపడుతున్నామని దానివల్ల భూగర్భ జలాలు అంతరించిపోకుండా రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు వర్షపు నీరు ప్రతి ఒక్కరూ వృధాగా పోకుండా మీ గృహాల పరిసర ప్రాంతాల్లో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ పుల్లయ్య ఉపాధి హామీ సిబ్బంది కూలీలు పాల్గొన్నారు.

# సప్తశక్తి సంఘం మహిళా సమ్మేళనం



**రాజంపేట, మేజర్‌న్యూస్ :** రాజంపేట పట్టణంలోని శ్రీ సరస్వతీ విద్యా మందిరం పాఠశాలలో సప్తశక్తి సంగం పేరున మహిళా సమ్మేళనం జరిగినది. ఈ కార్యక్రమానికి శ్రీమతి సాయి లక్ష్మి ఏకలవ్య ఫౌండేషన్ అన్నమయ్య జిల్లా ఇంచార్జ్ అధ్యక్షత వహించారు. వీరు ప్రతి మహిళ ఏడు శక్తులను కలిగి కుటుంబ మరియు దేశ అభివృద్ధిలో ప్రధాన పాత్ర పోషించగలరని వివరించారు. శ్రీమతి సీతారామమ్మ భారత దేశ ఉన్నతిలో మహిళల పాత్ర గురించి వివరించారు. శ్రీమతి మహేశ్వరమ్మ కుటుంబ ప్రబోధన గురించి ఉమ్మడికుటుంబాల ఆవశ్యకత గురించి చెప్పారు. డాక్టర్ ధనశ్రీ పర్యావరణం సంబంధించిన భారతీయ ద్రుష్టి అంశాన్ని మాట్లాడుతూ పిల్లల పట్ల భార్య ఆహార అలవాట్లు పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలు చెప్పారు. ప్రధానాచార్యులు కే గౌరీ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మహిళల పాత్ర గురించి ఇంట్లో విద్యార్థుల పట్ల మన శ్రద్ధ ఎలా ఉండాలని విషయాన్ని వివరించారు.



# పిపిపిని మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణ కుట్ర ను అడ్డుకోవాలి




## విద్యార్థి లోకానికి ఎస్ఎఫ్ఐ పిలుపు - రియంబర్స్ మెంట్ ను తక్షణమే విడుదల చేయాలి

**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో పాలకులు వైఫల్యం చెందారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షు, కార్యదర్శులు నరసింహ సర్వేపల్లి, డివి రమణ పిలుపునిచ్చారు .రైల్వే కోడూరు ప్రాంతంలో ఏపీ ఎన్ జి ఓ నందు జిల్లా విస్తృత స్థాయి సమావేశం ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి లతీఫ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా నలుమూలల నుండి ముఖ్యమైన నాయకులు హాజరయ్యారు. ఈ సందరరేగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షు, కార్యదర్శులు నరసింహ సర్వేపల్లి, డివి రమణ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యను ప్రైవేట్ కార్పొరేట్ వ్యక్తులకు అప్పజెప్పే ప్రయత్నం చేస్తున్నారని అందులో భాగంగానే నేడు మెడికల్ కాలేజీలను పిపిపి పేరుతో ప్రభుత్వ విద్యను వైద్యాన్ని పేద బడుగు బలహీన వర్గ విద్యార్థులకు అందకుండా చేసే ప్రయత్నం చేస్తుందని దానికి వ్యతిరేకంగా ఎస్ ఎఫ్ ఐ పోరాడుతుందని ఆ పోరాటంలో విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని మెడికల్ కాలేజ్ ప్రైవేటీకరణ ను అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. అధికారంలోకి రాక ముందు నారా లోకేష్ ఉన్నత విద్య కు శాపంగా ఉన్న జీవో నెంబర్ 77ను రద్దు చేస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చి 18 నెలలు అవుతున్న హామీని విస్మరించారన్నారు. పెండింగ్లో ఉన్నఫీజురియంబర్స్మెంట్ విడుదల చేయకపోవడంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఫీజులు కట్టలేక అప్పుల పరిస్థితి ఉందని కాబట్టి వెంటనే 4700 కోట్ల ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలని అన్నారు. కోడూరు ప్రాంతంలో ప్రత్యేక ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేయాలనిప్రభుత్వ ఐటిఐ కాలేజ్ కూడా ఏర్పాటు చేయించడం కోసం స్థానిక టిడిపి ఇన్చార్జి, ఎమ్మెల్యే చొరవ చూపాలని వారు తెలిపారు. సౌత్ ఇండియాలోనే అతిపెద్ద ఫ్రూట్స్ బిజినెస్గా ఉన్న రైల్వే కోడూరులో జ్యూస్ ఫ్యాక్టరీని, మంగంపేట మైనింగ్ స్థానికులకు 70% ఉద్యోగంలు ఇవ్వాలని అన్నారు. కోడూరు ఏరియా ఆసుపత్రిలో బ్లడ్ స్టోరేజ్ బ్యాంకు ఏర్పాటు చేయాలని అన్నారు. అంతే కాకుండా విద్య, ఉపాధి కల్పించడంలో పాలకులు నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. నరేంద్ర మోడీ అధికారం లోకి రాక ముందు నిరుద్యోగ యువతకు సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన మోడీ అధికారం చేపట్టి 11 ఏళ్ళు అయినప్పటికీ ఆ ఊసే ఎత్తడం లేదని ఆరోపించారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుకరిస్తూ దేశంలో నిరుద్యోగాన్ని పెంచి పోషిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భారత్ వెలిగిపోతుందని ఒకవైపు చెప్తూనే మరోవైపు మతోన్మాదాన్ని రెచ్చగొడుతూతనరాజకీయ పబ్బాన్ని గడుపుకుంటున్నారని ఆరోపించారు. జిల్లాలో పరిశ్రమలు లేకపోవడం వల్ల ఉపాధి అవకాశాలు లేక యువత వలసలు వెళుతున్నారని జిల్లాలో పరిశ్రమలు స్థాపించినిరుద్యోగులకు ఉపాధి కల్పించి వలసలను ఆపాలని డిమాండ్ చేశారు. జిల్లా ఉపాధ్యక్షులు మదన్ మోహన్ రెడ్డి, గురునాథ్, ఆఫ్రిద్, ప్రశాంత్, జగన్ ,సుమంత్, వేణు , ఇరానే, రిషి, లోకేష్, కృష్ణతరుణ్, చిన్న జిల్లా నలుమూలల నుండి ముఖ్యమైన ఎస్ఎఫ్ఐ నాయకులు విద్యార్థులు తదితరులు భారీగా పాల్గొన్నారు.

# విద్యార్థుల హక్కులకోసం పోరాడితే అరెస్టు చేయడం సిగ్గుచేటు

- వై.ఎస్.ఆర్.ఎస్.యూ రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైతన్య అరెస్టును ఖండించిన రాష్ట్ర అధికార ప్రతినిధి సుంకర చక్రధర్

- అరెస్టులతో ఉద్యమాల్ని ఆపలేరు - పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి

**పీలేరు మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా పీలేరు మండలం ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిల విడుదల కోరుతూ తాడేపల్లిలో శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులపై పోలీసులు చూపించిన క్రూరమైన దాడులను వై.ఎస్.ఆర్.ఎస్.యూ రాష్ట్ర అధికార ప్రతినిధి సుంకర.చక్రధర్ తీవ్రంగా ఖండించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కరడుగట్టిన నేరస్తుల్లా విద్యార్థులను లాఠీలతో కొట్టడం, ఈడ్చుకొని వాహనాల్లో నెట్టివేయడం ప్రజాస్వామ్యానికి మచ్చతెచ్చే చర్యలు.అదేవిధంగా విద్యార్థులన్యాయమైన ప్రశ్నలకు సమాధానమివ్వాల్సిన ప్రభుత్వమే పోలీసులను వాడుకొని అరాచకానికి పాల్పడటం దారుణం. ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిల కారణంగా లక్షలాది విద్యార్థుల భవిష్యత్తు గందరగోళంలో పడిన విషయం అందరికీ తెలిసిందే. ఈ నేపథ్యంలో వై.ఎస్.ఆర్ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు



పానుగంటి చైతన్య నేతృత్వంలో సాంఘిక సంక్షేమ శాఖ కార్యాలయ ముట్టడి సందర్భంగా ఆయనను అరెస్టు చేయడం మరియు విద్యార్థులపై పోలీసులు చేసిన అతి దారుణాన్ని తీవ్రంగా ఖండించారు. విద్యార్థులు ప్రశ్నించడం నేరమా? ఫీజుల కోసం కూలీలుఅయిన పరిస్థితులను ప్రశ్నించడం తప్పా? ప్రభుత్వవైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికే పోలీసులు విద్యార్థులపై జులుం చేసినట్లు అనిపిస్తోంది అని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికీ విద్యార్థులకు చెల్లించాల్సిన7100 కోట్ల రూపాయల బకాయిలను ఎప్పుడు విడుదల చేస్తుందో స్పష్టత ఇవ్వాలి అని డిమాండ్ చేశారు. ప్రశ్నించగానే కేసులు పెట్టడం, అరెస్టులు జరపడం ప్రజాస్వామ్యంపై దాడి వంటిదే అని ఆయన అన్నారు. తాడేపల్లిలో చేసిన అరాచక అరెస్టులపై తక్షణం విద్యాశాఖ మంత్రి క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.విద్యార్థులపై లాఠీ దాడులకు పాల్పడిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని చక్రధర్ డిమాండ్ చేశారు. బకాయిలు తక్షణమే విడుదల చేయకపోతే విద్యార్థి ఉద్యమం మరింత ఉధృతం అవుతుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వై.ఎస్.ఆర్ యువజన విభాగం అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షులు పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మూరే భువనేశ్వర్ రెడ్డి, వై.ఎస్.ఆర్ విద్యార్థి విభాగం జిల్లా ఉపాధ్యక్షులు మలతోటి నరేష్ కుమార్, పీలేరు నియోజకవర్గ అధ్యక్షులు లోకనాథం తదితరులు పాల్గొన్నారు.

# సహకార ఉద్యోగుల సమస్యలు సత్వరమే పరిష్కరించాలి

## ధర్నాలో ఉద్యోగుల డిమాండ్

**గాలివీడు,మేజర్న్యూస్ :** సకార శాఖ ఉద్యోగులు ఎదుర్కొంటున్న అనేక రకాల సమస్యలను సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆ శాఖ ఉద్యోగులు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక సొసైటీ కార్యాలయం ఎదుట సహకార ఉద్యోగుల సమస్యల పరిశీలించాలని ధర్నా నిర్వహించారు.ఈ సంద ర్భంగా ఏపీ పీఏసీఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుప్పం రెడ్డి బాబు, రాష్ట్ర కార్యదర్శి వేల్పుల ఆంజనేయులు మా ట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర వ్యవసాయ సహకార సంఘ ఉద్యోగులు ఈనెల 6వ తేదీ నుండి ఆందోళన కార్యక్రమాలు చెప్పటం ఉన్నట్లు తెలిపారు. తమ సమస్యల పరిష్కారంలో ఉన్నతాధికారులు నిర్లక్ష్యం వహిస్తుండడం దారుణం అన్నారు. జీవో నెంబర్ 36 ను వెంటన్ అమలుచేసి ఉద్యోగులకు ప్రొసీడింగ్స్ ఇచ్చి డిఎల్ఎఫ్ ఏర్పాటు చేసి జీతభత్యాలు చెల్లించాలని కోరారు. 2019, 24 వేతన సవరణలు పెండింగ్లో ఉన్న కారణంగా వాటిని సవరించి మధ్యంతర భృతిని ఇవ్వాలన్నారు.గ్రాడ్యుటీ చట్టాన్ని ఏమైనా చేసి చట్టప్రకారం చెల్లింపులు చేయాలి. ఉద్యోగుల పదవీ విరమణ వయసు 62 సంవత్సరాలకు పెంచాలి. 5 ఐదు లక్షలకు తక్కువ కాకుండా ఆరోగ్య భీమారం కల్పించాలి. ఎవరైనా ఉద్యోగి సర్వీస్లో ఉన్న గణపతికిందితే 20 లక్షలు ధర్మ భీమా విధానం కల్పించి కుటుంబానికి భరోసా కల్పించాలన్నారు. సమస్యలను సత్యమే పరిష్కరించని పక్షంలో ఈ నెల 15న జిల్లా కేంద్ర సహకార బ్యాంకుల వద్ద ధర్నా కార్యక్రమం ఉంటుందన్నారు 29న చలో విజయవాడ కార్యక్రమం ఉంటుంద న్నారు. జనవరి 3 నుంచి 26 వరకు అన్ని జిల్లాల ఉద్యోగుల ఆందోళన లు పూర్తయ్య వరకు విజయవాడ ధర్నా చౌక్ వద్ద నిరాహార దీక్షలు ఉంటాయన్నారు. జిల్లాల నిరాహార రిలే నిరాహార దీక్షలు పూర్తయినంత అనంతరం ఆమరణా




నిరాహార దీక్ష లు ఉంటాయన్నారు. కార్యక్రమంలో గాలివీడు, సహకార బ్రాంచ్ పరిధిలోని సంఘం సిబ్బంది, గాలివీడు, నూలివీడు ఫ్యాక్స్ సంఘం సిబ్బందిలు నల్ల బ్యాడ్జీలు ధరించి నిర్వహించారు. సి.ఇ. ఓ. కే. ఆంజనేయులు రెడ్డి. బి. ప్రతాప్ రెడ్డి. క్లర్క్ జి. శ్రీనివాసులు వి. రెడ్డెప్ప రెడ్డి, ఆర్. సాయి ప్రతాప్,ప్యాక్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులను దగా చేస్తున్న కేంద్రప్రభుత్వం

- కార్పోరేటర్లకు వ్యవసాయరంగాన్ని అప్పజెప్పేందుకు కుట్ర

**రామాపురం, మేజర్న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని పూర్తిగా నట్టేట ముంచడానికి పూనుకొన్నదని, ఇలాంటి రైతు వ్యతిరేక ఆలోచనలుమానుకొని,అన్నంపెట్టేరైతుదివాళి తీసి ఆత్మహత్యలపాలుకాకుండా చర్యలు తీసుకోవాలని అన్నమయ్య జిల్లా రైతుసంఘం ప్రధాన కార్యదర్శి వంగిమల్ల రంగారెడ్డి అన్నారు. సోమవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రైతుసంఘం ఆదేశాల ప్రకారం రాష్ట్ర వ్యాప్త నిరసనల కార్యక్రమంలో భాగంగా అన్నమయ్య జిల్లా రైతు సంఘం ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లా రామాపురం మండలతహసిల్దార్కార్యాలయం ఎదుట నిర్వహించిన నిరసన కార్యక్రమంలో రంగారెడ్డి పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గతంలో మూడు నల్ల చట్టాలను తీసుకొచ్చి 750 మంది రైతులని బలి తీసుకున్నదని, ఈ నూతన విత్తన, విద్యుత్తు 2025 బిల్లులు కార్పొరేట్లకు కొమ్ముకాయడానికేనని విమర్శించారు.కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా రైతులపైన దయఉంచి, వారికి అవసరమైన విత్తనాలు,యూరియా, మందులు 90 శాతం సబ్సిడీతో సకాలంలో ఇవ్వాలని, వారు తీసుకున్నటువంటి క్రాప్ లోన్లన్నీ మాఫీచేసి వెంటనే కొత్త రుణాలు మంజూరు చేయాలని ఆయన డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు జగన్, ఆంజనేయులు, షబ్బీర్ భాష, లక్ష్మిరెడ్డి, వెంకటసుబ్బయ్య, రామానుజులు తదితరులు పాల్గొనడం జరిగింది.

